అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

వరంగల్-హనుమకొండ

ములుగు, భూపాలపల్లి, జనగామ, మహబూబాబాద్

సమగ్ర తెలుగు దినపత్రిక

డాక్టర్స్ డే ప్రత్యేక సంచిక

ఉమ్మడి వరంగల్ జిల్లా

08 పేజీలు | సోమవారం 01 జులై 2024 | www.navatelangana.com

సీజనల్ వ్యాధుల పట్ల
అప్రమత్తంగా ఉండాలి

-వైద్యాధికారుల సూచనలు పాటించాలి -ప్రైవేటు ఆసుపత్రులపై ప్రత్యేక నిఘా..

- జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి - డాక్టర్ సీహెచ్ మధుసూదన్

వివరాలు 3లో..

కార్పొరేట్‌కు ధీటుగా
ప్రభుత్వ వైద్య సేవలు

మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

వివరాలు 7లో..

నిరంతరం పిల్లల వైద్య సేవలో...
వినయ్‌కుమార్ చిల్డ్రన్స్ హాస్పిటల్

డాక్టర్స్‌డే సందర్భంగా 'నవతెలంగాణ' ప్రత్యేక ఇంటర్వ్యూలో డాక్టర్ వినయ్‌కుమార్

వివరాలు 6లో..

అప్రమత్తంగా ఉండాలి

కాటాపూర్ పీహెచ్‌సీ వైద్యాధికారి రంజిత్

వివరాలు 6లో..

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మంచి ఆహారపు అలవాట్లు, క్రమం తప్పని వ్యాయామం
ఆరోగ్యవంతమైన జీవన విధానానికి పునాది
'నవతెలంగాణ'తో తాడ్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి
డాక్టర్ చిరంజీవి ప్రత్యేక ఇంటర్వ్యూ

నవతెలంగాణ-తాడ్వాయి

డాక్టర్స్ డే సందర్భంగా ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని తాడ్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రముఖ వైద్యులు (మెడికల్ ఆఫీసర్) చిరంజీవితో ప్రత్యేక ఇంటర్వ్యూ !

నవతెలంగాణ : డాక్టరు గారు నమస్తే, డాక్టర్స్ డే శుభాకాంక్షలు

డాక్టర్ : నమస్కారం థాంక్ యూ, వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు

నవతెలంగాణ : అనారోగ్య సమస్యలు ఉన్నవారికి మీరిచ్చే సూచన ? మీరు అందించే చికిత్స ఏమిటి ?

డాక్టర్ : అనారోగ్య సమస్యలు ఉన్నవారు తప్పనిసరిగా దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రి ని సంప్రదించాలి. అప్పుడు రోగి లక్షణాలు, వారికి కలుగుతున్న అనారోగ్య సమస్యలు వారి మాటల ద్వారా తెలుసుకొని, సరైన రీతిలో పేషంట్ అనారోగ్య సమస్యను డయాగ్నోసిస్ (గుర్తించి) చేసి తాము ఇచ్చే చికిత్స ద్వారా తగ్గే అవకాశం ఉంటే తగ్గించడం, లేదంటే పేషంట్‌ని సంబంధిత ప్రత్యేక వైద్యుని వద్దకు చికత్స కోసం వెళ్లమని సూచించడం జరుగుతుంది.

నవతెలంగాణ :సీజనల్ వ్యాధులు అంటే ఏమిటీ ?

డాక్టర్ : ఇప్పుడు వర్షాల సీజన్ మొదలైంది కాబట్టి ప్రతి ఒక్కరు దోమల గురించి చాలా జాగ్రత్తగా ఉండాలి. పరిసరాలలో నీరు నిలువ లేకుండా చూసుకోవాలి. కొబ్బరిచిప్పలు తదితర వాటిల్లో నీరు నిలువ ఉండటం మూలాన దోమలు తయారై డెంగ్యూ, మలేరియా వంటి విషజ్వరాల బారిన పడే ప్రమాదం ఉంటుంది. వర్షాలవల్ల నీరు కలుషితమయ్యే అవకాశం ఉంటుంది. కలుషిత ఆహారం, నీరు తీసుకోవడం వల్ల అతిసార వ్యాధికి గురయ్యే అవకాశం ఉంటుంది. అందుకే పరిసరాలలో నీరు నిలువ ఉండకుండా జాగ్రత్త వహించాలి.

నవతెలంగాణ : డెంగ్యూ జ్వరం గురించి వివరిస్తారా?

డాక్టర్ : డెంగ్యూ జ్వరం ఏడీసీజీపీటీ అనే దోమకాటు వల్ల సంక్రమించే వ్యాధి, డెంగ్యూ జ్వరం లక్షణాలు అధిక జ్వరం, దద్దుర్లు, తలనొప్పి, కండరాలు,కీళ్ల నొప్పులు. కొన్ని తీవ్రమైన కేసులు రక్తస్రావం, షాక్‌కు దారితీస్తాయి, ఇది ప్రాణాంతకమవుతుంది. సాధారణంగా సంక్రమణ తర్వాత నాలుగు, ఆరు రోజుల నుండి ప్రారంభ మవు తాయి. 10రోజుల వరకు ఉంటాయి. ఆకస్మిక అధిక జ్వరం (105 డిగ్రీలు), కాలేయం పెద్దదిగా మారడం, రక్త ప్రసరణ వ్యవస్థ వైఫల్యం వంటి అరుదైన సమస్యలు ఇందులో ఉన్నాయి. లక్షణాలు భారీ రక్తస్రావం, షాక్ మరణంగా మారవచ్చు. దీన్నే డెంగ్యూ షాక్ సిండ్రోమ్ అంటారు. మీ రక్తనాళాలు దెబ్బతిన్నప్పుడు, లీకేజీ అయినప్పుడు తీవ్రమైన డెంగ్యూ వస్తుంది. మీ రక్త ప్రవాహంలో గడ్డకట్టే కణాల సంఖ్య (ప్లేట్‌లెట్స్) తగ్గుతుంది. ఇది స్ట్రోక్, అంతర్గత రక్తస్రావం, అవయవ వైఫల్యం, మరణానికి కూడా దారి తీస్తుంది. ఎవరికైనా డెంగ్యూ జ్వరం లక్షణాలు కనిపించినప్పుడు వెంటనే వైద్యుడిని సంప్రదించండి.



నవతెలంగాణ:మలేరియా జ్వరం గురించి వివరిస్తారా ?

డాక్టర్ : అన్ని దోమలు మలేరియాను వ్యాప్తి చేయవు. మలేరియా అనేది ప్లాస్మోడియం అనే పరాన్నజీవి వల్ల కలిగే ప్రాణాంతకమైన దోమల ద్వారా సంక్రమించే అంటు వ్యాధి, కేవలం అనోఫిలస్ అనే ఆడ జాతి దోమల వల్ల మాత్రమే మనుషులకు మలేరియా సోకుతుంది. గర్భంలో ఉన్న శిశువుకు తల్లి నుంచి వ్యాధి రా వచ్చు. వ్యాధిగ్రస్తుని రక్తం ఎక్కించడం వలన, వ్యాధి గ్రస్తుడు వాడిన సిరంజిని వాడడంతో కూడా మలేరియా బారిన పడవచ్చు.

నవతెలంగాణ : మలేరియా జ్వరం లక్షణాలు, నివారణ ?

డాక్టర్: మలేరియా సాధారణ లక్షణాలు జ్వరం, చలి, తలనొప్పి, వికారం, వాంతులు, అల సట, పొత్తికడుపు నొప్పి, వేగంగా శ్వాస తీసు కోవడం, దగ్గు మొదలైనవి. ప్రస్తుతం మలేరియాకు సమర్థ వంతమైన చికిత్స అందుబాటులో ఉంది. అయితే సమయానికి చికిత్స చేయించుకోకపోతే మలేరియా ప్రాణాంతకంగా పరిణమిస్తుంది.

నవతెలంగాణ : అతిసార వ్యాధి కలగడానికి గల కారణాలు ? లక్షణాలు ?

డాక్టర్ : వర్షాకాలంలో త్రాగునీరు కలుషితమయ్యే అవకాశం ఎక్కువ, కలుషిత ఆహారం, నీరు తీసుకోవడం మూలాన అతిసార వ్యాదికి గురవుతారు. వ్యాధి లక్షణాలు వాంతులు, విరేచనాలు, తక్కువ ఉష్ణోగ్రతతో జ్వరం, డీసెంట్రి ఐతే రక్త విరేచనాలు, వికారంగా ఉండడం, అన్నహితం లేకపోవడం, మాములుగా ఈ జబ్బు 2-3 రోజులలో తగ్గిపోతుంది. పిల్లల్లో అతిసారం సాధారణంగా ఐదు నుంచి ఏడు రోజుల లోపల తగ్గిపోతుంది. లేదంటే రెండు వారాల వరకు ఉంటుంది. అతిసార వ్యాధిని అంగ్ల భాషలో డయేరియా అంటారు. అతిసార వ్యాధి మాములుగా వైరస్ వల్ల వస్తుంది. రెండు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు కలిగిన పిల్లలకు రోటా వైరస్ వల్ల వస్తుంది. ఇదే అతిసార వ్యాధితో పాటు నెత్తురు పడితే 'డీసెంట్రీ' అంటారు. పిల్లలో మత్యువుకు ఇది అతి ముఖ్యమైన కారణం. డీసెంట్రి వివిధ రకాలైన బ్యాక్టీరియా, ప్రోటోజోవాల ద్వారా వల్ల వస్తుంది. కలరా కూడా ఒక రకమైన అతిసార వ్యాధి.రోగి బ్రతికితే డయేరియా చస్తే కలరా అంటారని సామెత . వరల్డ్ హెల్త్ ఆర్గనైసేషన్ ప్రకారం ఒక మనిషి రోజులో మూడు లేక అంతకంటే ఎక్కువ సార్లు వదులుగా వీరేచనాలు చేసుకుంటే దాన్ని అతిసారం అంటారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలలో మరణానికి అతిసార వ్యాధి రెండవ ప్రధాన కారణం. అతిసార వ్యాధి సురక్షిత నీరు తాగుతు, పరిశుభ్రత పాటించడము వలన నివారించవచ్చు.

నవతెలంగాణ:డయాబెటిస్, అధిక రక్తపోటు చాలా మందిలో కనిపిస్తున్న సమస్య వీరికి మీరిచ్చే సూచన ?

డాక్టర్ : మంచి ఆహారపు అలవాట్లు, క్రమం తప్పని వ్యాయామం ఆరోగ్యవంతమైన జీవన విధానానికి పునాది. డయాబెటిస్, అధిక రక్తపోటు ఉన్నవ్యక్తులు మితమైన ఆహారం ఎక్కువసార్లు తీసుకోవడంతో పాటు వైద్యుని సంప్రదిస్తూ అతని సలహా మేరకు క్రమం తప్పని కనీసం 30నుండి 45నిమిషాల వేగవంతమైన నడక లేక వ్యాయామం చేయడంవల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

పరిశుభ్రతతోనే ఆరోగ్య పరిరక్షణ

చుంచుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ యమున

నవతెలంగాణ-మంగపేట

వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడానికి వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతే ప్రధానమని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు చిన్నపాక యమునా అన్నారు. వర్షాకాలంలో సంభవించే సీజనల్ వ్యాధులపై 'నవతెలంగాణ' నిర్వహించిన ప్రత్యేక ఇంటర్వ్యూలో డాక్టర్ యమునా మాట్లాడారు. జులై 1న డాక్టర్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.



వర్షాలు పడి సీజనల్ వ్యాధులు ప్రారంభమవు తున్నందన ప్రజలు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిస రాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 13 గ్రామాలకు వైద్య సేవలు అందుతు న్నాయని, జిల్లా కలెక్టర్, డీఎం అండ్ హెచ్ఓ ఆదేశాల మేరకు అన్ని జాతీయ వైద్య సేవా కార్యక్రమాలను తమ పరిధిలోని గ్రామాల్లో చేపడుతున్నట్లు యమున తెలిపారు. ఈ నెల 2న తమ పరిధిలోని గ్రామాల్లో స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు వెల్లడించారు.12గంటలు సేవలదించే తమ ఆస్పత్రిలో రాత్రి సమయంలో మాత్రం వైద్య సేవలు అందుబాటులో ఉండవని, ఏదైనా కేసు వస్తే మండల కేంద్రంలోని ఆస్పత్రికి వెళ్లాలని సూచనలు చేస్తున్నట్టు చెప్పారు. ప్రస్తుతం ఆసుపత్రిలో అన్ని రకాల పరికరాలు, మందులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో పూర్తి సిబ్బంది ఉందని కేవలం ఇద్దరు ఆశా వర్కర్లు వుంటే సరిపోతుందని తెలిపారు. గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ రోగాల సర్వేతో పాటు గర్భిణులను నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

సెల్ కౌంటర్ మరమ్మత్తులు చేయాలి

ఆసుపత్రిలో సదుపాయాలు ప్రస్తుతం బాగానే వున్నాయి. సెల్ కౌంటర్ మాత్రమే మరమ్మత్తులు చేయించాల్సి వుంది. మరమ్మత్తుల గురించి డీఎంహెచ్ఓకు తెలుపగా బడ్జెట్ విడుదల అవ్వగానే మరమ్మతులు చేయిస్తానని తెలిపినట్లు వెళ్లడిందించి.

అప్రమత్తత అవసరం

వర్షాకాలంలో వ్యాధుల పట్ల అప్రమత్తంగా వుండాలని తెలిపారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. నీటి గుంటలు లేకుండా చూసుకోవాలని, దోమ తెరలు విధిగా పాటించాలని, కాచి చల్లార్చిన నీటినే తాగాలని తెలిపారు. జ్వరం బారిన పడ్డప్పుడు సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సంప్రదించాలని సూచించారు.

ప్రజల ఆరోగ్య పరిరక్షణే కర్తవ్యం

పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ చంద్రకాంత్

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల ప్రజల ఆరోగ్య పరిరక్షణ కర్తవ్యంగా విధులు నిర్వర్తిస్తూ మెరుగైన సేవలు అంది స్తున్నామని మండల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ చంద్రకాంత్ అన్నారు. జులై 1 డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ చంద్రకాంత్ 'నవతెలంగాణ'తో మాట్లాడారు. స్థానికంగా ఉంటూ డ్యూటీ టైంలో కాకుండా ఇతర సమయాలలో కూడా సమాచారం అందిన వెంటనే స్పందించి వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు.



మండల కేంద్రంలోని పిహెచ్‌సీకి ప్రతిరోజు ఇన్ పేషంట్లు 15నుండి 20మంది వరకు వస్తుంటారు. అవుట్ పేషెంట్లు 80నుండి 90మంది వస్తున్నారు. పేషెంట్లకు సరిపడా మందులు ఇస్తున్నాం. దవాఖానాలో మందుల కొరత లేదని అన్నారు. ఒక మెడికల్ ఆఫీసర్ పోస్టు ఖాళీగా ఉన్నదని,భర్తీ చేయాలని కోరినట్టు చెప్పారు. డెంగ్యూ కిట్స్ కొరత ఉన్నదని, ఇండెంట్ కోసం జిల్లా వైద్య అధికారికి వచ్చామన్నారు. 24గంటల ప్రసూతి వైద్య సేవలు, పాముకాటు తేలుకాటు ఇంకేమన్నా యాక్సిడెంట్ కేసులు, ఎమర్జెన్సీ కేసులు జరిగితే ప్రాథమిక వైద్యం ఇచ్చి వాళ్లను ములుగు జిల్లా హాస్పిటల్ రెఫర్ చేస్తున్నట్టు చెప్పారు. హాస్పటల్ జాతీయ రహదారిపై ఉన్నందున యాక్సిడెంట్ కేసులు చాలా వస్తున్నాయి.


హెడ్ క్వార్టర్‌లోనే ఉంటూ వైద్య సేవలందిస్తున్నా

నేను ఇక్కడ లోకల్‌లో హెడ్ క్వార్టర్‌లో ఉంటున్నా. ఏదైనా ఎమర్జెన్సీ కేసు ఉంటే నైట్ టైం కూడా వచ్చి వైద్య చేస్తున్నా. మా స్టాఫ్ నర్స్ 24గంటలు పిహెచ్‌సిలోనే ఉండి వైద్య సేవలు అందిస్తున్నారు. నూతనంగా సికిల్‌సెల్ స్క్రీనింగ్ ప్రోగ్రామ్ స్టార్ట్ చేసినం. అన్ని నేషనల్ హెల్త్ ప్రోగ్రాం కంటిన్యూ చేస్తున్నాం. పీహెచ్‌సీ పరిధిలో జనాభా 14,500మంది ఉండగా, ఐదు సబ్ సెంటర్లు ఉన్నాయి. బుస్సాపూర్, చల్వాయి, దుంపలగూడెం, గోవిందరావుపేట, రంగాపూర్‌లో సమయానుగుణంగా ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందిస్తున్నాం. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉండటంతో వేడి చేసి చల్లార్చిన నీటిని తాగాలి. ఇంట్లో నీటిని ఎక్కువ రోజులు నిల్వ ఉంచకూడదు. కూలర్‌లో, పూలకుండిలో, పాత టైర్లలో నీళ్లు ఉంటే పారబోయాలి. ఎందుకంటే అందులో డెంగ్యూ దోమలు వద్ధి చెందుతాయి. దోమతెరలను వాడితే మంచిది. జ్వరం విరోచనాలు వాంతులు వస్తే నిర్లక్ష్యం చేయకుండా దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్‌కు చూపించుకోవాలి. చాలామంది గూగుల్‌లో చూసుకొని సొంత ట్రీట్మెంట్ తీసుకుంటున్నారు. అది చాలా ప్రమాదకరం అలా చేయకండి, ఆరోగ్యపరంగా ఎలాంటి సందేహం ఉన్న సమీపంలోని వైద్య సిబ్బంది వద్దకు వెళ్లి నివత్తి చేసుకోండి, యూట్యూబ్ వైద్యాలతో ఆరోగ్యాన్ని సర్వనాశనం చేసుకోవద్దు అని సూచించారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-వైద్యాధికారుల సూచనలు పాటించాలి -ప్రైవేటు ఆసుపత్రులపై ప్రత్యేక నిఘా..

- జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి - డాక్టర్ సిహెచ్ మధుసూదన్



నవతెలంగాణ-భూపాలపల్లి

వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమ త్తంగా ఉండాలని, వైద్య అధికారుల సూచనలు, సలహాలు పాటిం చాలని, జిల్లాలో అధిక బిల్లులు వసూలు చేస్తున్న ప్రైవేటు ఆసుపత్రులపై ప్రత్యేక నిఘా ఉంచామని, జిల్లా వైద్యారోగ్యశా ఖాధికారి డాక్టర్ సిహెచ్ మధుసూదన్ తెలిపారు. నేడు డాక్టర్స్ డే సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిహెచ్ మధుసూదన్‌తో 'నవ తెలంగాణ' ప్రత్యేక ఇంటర్వ్యూ..

వర్షాకాలం వచ్చేసింది. వాన తనతో పాటు కొంత హాయి. కొంత చిరాకు, కొంత అనారోగ్యాన్ని కూడా తీసుకొ స్తుంది. మరి ఈ కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల ఆహారపు అలవాట్లు, తీసుకోవాల్సిన ఈ కాలంలో ముఖ్యంగా అంటు వ్యాధులు ఎక్కువగా ప్రబలే అవకాశం ఉంది. మరీ ముఖ్యం గా చెప్పాలంటే దోమల బెడద. ఎక్కడ పడితే అక్కడ కుప్పలు తెప్పలుగా పుట్టుకొచ్చేస్తుంటాయి. కాబట్టి వీలైనంత వరకు ఇంటికి చుట్టు పక్కల ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూ సుకోవాలి. ఇన్ఫెక్షన్ రాకుండా ఉండటానికి తరచూ చేతులను సబ్బుతో కడుక్కోవాలి. సాధారణంగా చాలామందికి ఈ కాలంలో యాంటీ బయోటిక్స్ తీసుకునే అలవాటు ఉంటుం ది. ఇదీ మరీ అంత మంచిది కాదని నా అభిప్రాయం. వీటికి బదులు శరీరంలోని వ్యాధినిరోధక శక్తిని పెంపొందించుకోవ డం మంచిదని సలహా ఇస్తున్నారు. ఈ కాలంలో పెరిగే బ్యాక్టీరియాల కారణంగా హ్యుమిడిటీ పెరిగి శరీ ఉష్ణోగ్రత పెరగవచ్చు లేదా తగ్గవచ్చు. ఫలితంగా కామెర్లు, మలేరియా, టైఫాయిడ్, కలరా, దగ్గు, జలుబు, జ్వరం, ఫ్లూ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. అధిక ఫైబర్ ఉన్న బార్లీ, గోధుమ, బియ్యం, ఉసిరి వంటి ఆహార పదార్థాలను ఎక్కు వగా తీసుకోవాలి ఎందుకంటే ఇవి తొందరగా జీర్ణమవడమే కాకుండా శరీరంలోని జీర్ణశక్తిని కూడా పెంచుతాయి. ప్రకృతి ఆయుర్వేదాలైన అశ్వగంధ, గురుచి, కేసర్ వంటివి అధిక రోగనిరోధక శక్తిని కలిగి ఉండి ఒత్తిడిని పారదోలుతాయి. తాజా పండ్లు, పచ్చటి కూరగాయలు వంటివి తీసుకోవడం మంచిది.

నవతెలంగాణ : జిల్లాలో ఆస్పత్రుల వివరాలు తెలపండి?

డీఎంహెచ్ఓ: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రధాన ఆసుపత్రితో పాటు, రెండు కమ్యూనిటీ హెల్త్ సెం టర్లు, 13 పీహెచ్‌సీలు,1 పట్టణ ఆరోగ్య కేంద్రం, 90 సబ్ సెంటర్లు ఉన్నాయి.

నవతెలంగాణ : జిల్లాలో సరిపడా వైద్యులు ఉన్నారా?

డీఎంహెచ్ఓ : 21 మంది వైద్యులు ఉండాల్సిండగా 15 మంది ఉన్నారు. మరో ఆరుగురిని నియమించాల్సి ఉంది.

నవతెలంగాణ : జిల్లాలో ఎంతమంది ఏఎన్ఎంలు ఉన్నారు?

డీఎంహెచ్ఓ: జిల్లాలో 180 మంది ఏఎన్ఎంలు అవసరం ఉండగా 141 మంది ఉన్నారు. 39 మంది ని నియమించాల్సి ఉంది.

నవతెలంగాణ :జిల్లాలోని ఆసుపత్రుల్లో సరిపడా మందులు ఉన్నాయా?

జిల్లాలో సీహెచ్సి, పీహెచ్సి, పల్లె దవాఖానాల్లో సరిపడా మందులు ఉన్నాయి. అవసర మైన మందులు తెప్పించు కోవాలని వైద్యులకు ఆదేశాలిచ్చాం. వరంగల్, భూపాలపల్లి ఔషధ కేంద్రాల నుంచి ఆసుపత్రులకు పంపించేలా చర్యలు తీసుకుంటున్నాం.

నవతెలంగాణ : పాములు, విష కీటకాల బెడద ఎక్కు వగా ఉంటుంది. వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయా?

డీఎంహెచ్ఓ: పాము, కుక్క కాటుకు వినియోగించే ఏవీఎస్, ఏఆర్వో మందులు పీహెచ్‌సీల్లో అందుబాటులో ఉన్నాయి. పాముకాటుకు గురైన వెంటనే ఆసుపత్రికి తరలించాలని అవగాహన కల్పిస్తున్నాం.

నవతెలంగాణ : జిల్లాలో సమస్యాత్మక ప్రాంతాలు గుర్తించారా?

డీఎంహెచ్ఓ: జిల్లాలో మొత్తం 80 సమస్యాత్మక గ్రామా లను గుర్తించాం. వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తాం. వైద్యారోగ్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు చేపడ తాం. పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నాం.

నవతెలంగాణ : వర్షాకాలంలో మారుమూల ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారా ?

డీఎంహెచ్ఓ: మహదేవపూర్, పలిమెల, మల్హర్, మహా ముత్తారం, భూపాలపల్లి మండలాల్లోని మారుమూల ప్రాం తాలపై ప్రత్యేక దృష్టి పెట్టాం. ముందస్తుగా మందుల నిల్వలు చేరవేస్తాం. జులై, ఆగస్టు నెలల్లో కాన్పులు అయ్యే గర్భిణుల జాబితా తయారు చేస్తున్నాం. వారిని కాన్పు తేదీకి పదిరోజుల ముందుగానే జిల్లా ఆసుపత్రికి లేదా, మహాదేవపూర్, కాటా రంలో నిర్మించిన బర్త్ వెయిటింగ్ రూమ్‌లకు తరలిస్తాం. పర్యవేక్షణకు జిల్లాలో 14 ర్యాపిడ్ రెస్పాన్స్ టీంలు ఉన్నాయి.

నవతెలంగాణ : వైద్య సిబ్బంది సమయ పాలన పాటించేలా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

డీఎంహెచ్ఓ : సమయ పాలన పాటించకుంటే చర్యలు తీసుకుంటామని ఆదేశాలిచ్చాం. వైద్యాధికారు లతో పర్యవేక్షణ చేపడుతున్నాం.

నవతెలంగాణ : నిబంధనలు పాటించని ప్రైవేటు ఆసుపత్రులపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

డీఎంహెచ్ఓ : ప్రైవేటు ఆసుపత్రులలో అనవసర పరీక్షలు చేయవద్దని, పరీక్ష లకు అయ్యే రుసుం వివరాలను ప్రదర్శించాలని ప్రైవేటు ఆసుపత్రులకు ఆదేశాలు జారీ చేశాం. రాష్ట్ర వైద్య మండలి బృందం ఇటీవల పర్యటించి అనుమతులు లేని ఆసుపత్రులు, అర్హత లేని వైద్యులపై కేసులు నమోదు చేసింది.

నవతెలంగాణ: సీజనల్ వ్యాధులపై ప్రజలకు ఎలాంటి సూచనలిస్తారు?

డీఎంహెచ్ఓ : వ్యాధుల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి. ఈగలు, దోమలు రాకుండా జాగ్ర త్తలు తీసుకో వాలి. జ్వరం, ఒళ్లు నొప్పులు, అనారోగ్య సమస్యలున్నా పరీక్ష లు చేయించుకోవాలి.

నవతెలంగాణ : సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు తీసుకుంటున్న చర్యలు ?

డీఎంహెచ్ఓ: సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు ఇటీవలే జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో సమీక్ష సమావేశం జరిగింది. ప్రత్యేక కార్యాచరణతో సీజనల్ వ్యాధులను నివారించేందుకు కృషి చేస్తాం. పల్లె దవాఖానాల్లో 53 మంది ఎమ్మెల్ హెచ్ ఓ లు ఉన్నారు. ఆయా కేంద్రాల్లో మలేరియా నిర్ధారణ పరీక్షలు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం.. డెంగీ లక్షణాలుంటే రక్త నమూనాలు తీసుకుని జిల్లా కేంద్రంలోని ల్యాబ్ కు పంపేలా ఏర్పాటు చేశాం. గ్రామాల్లో, పట్టణంలో తాగు నీటి నమూనాలను పరీక్షలు చేయాలని ఆర్ డబ్ల్యూఎస్ అధికారులను కోరాం.

నవతెలంగాణ : వ్యాధులను ఎదు ర్కొనేందుకు ఎలాంటి చర్యలు తీసుకుం టున్నారు?

డీఎంహెచ్ఓ : మలేరియా, డెంగీ, మెదడువాపు, బోద కాలు, జికా, చికెన్ గన్యా, లాంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. కలుషిత తాగునీటితో అతిసారం వ్యాపించే ప్రమాదం ఉంది. నీరు కలుషితం కాకుండా తాగునీటి పథకాలను శు భ్రపర్చుకుని క్లోరినేషన్ చేసే విధంగా పంచాయతీ రాజ్ శాఖ అధికారుల సమన్వయంతో పని చేస్తున్నాం. దోమల నివా రణకు ప్రతి శుక్రవారం డ్రైడే చేపట్టి నీటి నిల్వ ప్రదేశాలను గుర్తించి పూడ్చివేసేలా, మురుగునీటి గుంతల్లో ఆయిల్ బాల్స్ వేసేలా చర్యలు తీసుకుంటున్నాం.

పాము కాటుకు... నాటు వైద్యం ప్రమాదకరం

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గుగులోత్ రవి

నవతెలంగాణ-మరిపెడ

పాము కాటుకు నాటు వైద్యం ప్రమాదకరమని ప్రభుత్వ దావఖానలోనే వైద్యం అందుబాటులో ఉందని మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గుగులోత్ రవినాయక్ అన్నారు. ఆదివారం నవతెలంగాణతో ఆయన మాట్లాడారు. వర్షాకాలంలో పాముల బెడద ఉంటుందని, జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా పొలం పనులు చేసే రైతులు, కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నాటు వైద్యంతో ప్రాణాలకు ముప్పని అన్నారు. జూన్, జూలైలో పాములు వాటి ఆవాసాలను విడిచి బయటకు వస్తుంటాయని వివరించారు. బొరియల్లో ఉండే పాములు ఆహారం కోసం పొలం గట్లు, పొదల వెంట సంచరిస్తుంటాయని తెలిపారు. వీటిని గమనించక పలువురు పాము కాటుకు గురవుతుంటారని అన్నారు. ఏటా పాము కాటుకు గురై ఎంతో మంది మృత్యువాత పడుతున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో అన్నదాతలు ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.

విష సర్పాలు రెండు రకాలు

మొదటిది న్యూరోటాక్సిల్ రకం నాగు పాము, కట్ల పాము, రెండో రకం హిమోటాక్సిన్ దీని విషం కాటేసిన పదిహేను నిమిషాల్లో ప్రభావం చూపెడుతుంది. అంటే రక్తపింజర పాము. న్యూరోటాక్సిల్‌తో నోటి ద్వారా నురుగు వచ్చి శ్వాస ఆడక మతి చెందే ప్రమాదం ఉంది. ఇది గుండెపై ప్రభావం చూపి నాడీ వ్యవస్థను దెబ్బతీస్తుంది. దీని విషం కాటేసిన రెండు గంటల తరువాత శరీరంపై ప్రభావం చూపు తుంది. హిమోటాక్సిన్‌తో రక్తనాళాల కణాల్లో కణజాలం నశించి కాటు పడిన భాగంలో వాపు వస్తుంది. కాటేసింది ఎలాంటి పాము తెలుసుకుంటే చికిత్స చాలా సులభం. పక్క పక్కన రెండు దంతాలతో కాటు వేస్తే అది ఖచ్చితంగా విష సర్పమే. ఎటువంటి పాము కాటే సినా ఆసుపత్రుల్లో చికిత్సలు అందిస్తారు. తీవ్రతను బట్టి ఇంజక్షన్ వేస్తారు. యాంటీ స్నేక్ వీనం, యాంటీ పాలి వీనం అనే రెండు రకాల మందులు ఉంటాయి.





ఆందోళన అవసరం లేదు

పాము కాటుకు గురైనప్పుడు ఆందోళనకు గురి కావద్దు. ఇది గుండెపోటుకు దారి తీస్తుందని ప్రాథమిక చర్యగా కాటు వేసిన ప్రదేశం పై భాగంలో కట్టు కట్టాలి. ఆ వెంటనే చికిత్స కోసం వెళ్లాలి. పాము కాటుకు గురైన వారు ఆసుపత్రికి వెళ్లి స్పష్టంగా చెప్తే దానికి సంబంధించిన చికిత్స చేస్తారు. అక్కడ యాంటీ స్నేక్ వీనం ఇంజక్షన్లు అందుబాటులో ఉంటాయి. రక్తం గడ్డ కట్టే అవకాశం ఉంటే దానికి ఈ ఇంజక్షన్ పని చేస్తుంది. గుండెపోటు రాకుండా ఈ మందు ఉపకరిస్తుందన్నారు.

జాగ్రత్తలు తీసుకోవాలి

సాధ్యమైనంత వరకు పాములు, విష కీటకాల బారిన పడకుండా ఉండాలి. రాత్రి పూట పొలాలకు వెళ్లే వారు కర్ర, టార్చ్‌లైటు తీసుకెళ్లాలి. కప్పలు, ఎలుకలు ఉన్న చోట పాములు సంచరిస్తుంటాయి. ఇంటి ఆవరణలో కంప చెట్లు, పిచ్చి మొక్కలు, రంధ్రాలు, నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తగా చూసుకోవాలి. ఇళ్లలో ఎలుకలు ఉంటే పాములు వస్తాయి. చిన్నారులు రాళ్లు, చెట్ల పొదల వైపు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి. రాత్రి పూట పొలాలకు వెళ్లే వారు సాధ్యమైనంత వరకు పొడవాటి బూట్లు ధరించడం ఎంతో మంచిది.

నాటువైద్యాన్ని ఆశ్రయించొద్దు

గ్రామీణ ప్రాంతాల్లో మూఢ నమ్మకాలు ఎక్కువ. దీంతో కొంత మంది బాధితులు వైద్యులను సంప్రదించకుండా మంత్రగాళ్లను, నాటు వైద్యులను ఆశ్రయిస్తుంటారు. విషసర్పం కాటేసినప్పుడు ఆసుపత్రికి తీసుకెళ్లకుండా నాటు వైద్యుడిని ఆశ్రయిస్తే ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉంది. విషం లేని పాములు కాటుకు గురైన వారు ప్రాణాలతో బయట పడితే మంత్రగాళ్ల మహిమ అని పలువురు నమ్ముతుంటారు. ఇదే బాధితుల పాలిట ముప్పుగా మారుతుంది. సకాలంలో వైద్యం అందక ఎంతో మంది మృత్యువాత పడుతుంటారు.

మూఢ నమ్మకాలతో ప్రాణాపాయం-

పాముకాటుకు గురైన వ్యక్తులను నేరుగా ఆసుపత్రులకు తరలించాలని. మూఢ నమ్మకాలతో ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దు. సమీపంలోని పీహెచ్‌సీలతో పాటు జిల్లా ప్రధాన ఆసుపత్రిలో పాము కాటుకు సంబంధించిన ఇంజక్షన్లు అందుబాటులో ఉంటాయి. వర్షాకాలంలో పాముల బెడద ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా వ్యవసాయ పనుల చేసే సమయంలో రైతులు, కూలీలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

- పీహెచ్‌సీ వైద్యాధికారి రవి

ప్రభుత్వ వైద్య సేవలు వినియోగించుకోవాలి

వైద్యాధికారి డాక్టర్ కొమరం మహేందర్

నవతెలంగాణ-వాజేడు



ప్రభుత్వ వైద్యశాలలో అన్ని రకాల వైద్య సేవలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని వాజేడు ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ కొమరం మహేందర్ సూచించారు. జులై 1 డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ చంద్రకాంత్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా 'నవతెలంగాణ' ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడారు.

అనారోగ్య సమస్యలపై ప్రజలు గ్రామాల వారీగా ఉన్న ప్రభుత్వ వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలను సంప్రదించి చికిత్స నిమిత్తం ప్రతి ఒక్కరూ ప్రభుత్వ వచ్చి వైద్యశాలలో అందుబాటులో ఉన్న సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రైవేట్ హాస్పిటల్స్‌కి గ్రామాల్లో వున్న ఆర్ఎంపీల వద్దకు వెళ్లి ఎక్కువగా డబ్బులు ఖర్చులు చేసుకోకుండా, ప్రభుత్వ వైద్య శాలలో అన్ని వసతులతో కూడిన ఉచిత వైద్యం వినియోగించుకోవాలన్నారు. వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండలంలోని 32గ్రామాల పరిధిలో 13600జనాభాకు, ప్రభుత్వ ఉచిత వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి. వైద్యశాలకు రోజువారీగా వివిధ రకాల ఇబ్బందులతో రోగులు చికిత్స నిమిత్తం ఇన్‌పేషెంట్స్ 60నుండి 80దాకా వస్తుంటారని, రోగులకు సంబంధించిన అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతానికి వైద్యశాలలో సిబ్బంది కొరత, పరికరాల కొరత లేదని తెలిపారు. ఓపి, ఐపి సాధారణ డెలివరీలు, అత్యవసర చికిత్సలు అందుబాటులో ఉన్నాయని, పిహెచ్సి పరిధిలో ప్రతి గ్రామంలో ఇంటింటికి ఫీవర్ సర్వేలు నిర్వహిస్తున్నామని డాక్టర్ కొమరం మహేందర్ 'నవతెలంగాణ'కు తెలిపారు.

సీజనల్ వ్యాధుల నివారణ కోసం ముందస్తు చర్యలు

మారుమూల గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు
రోహిర్ పీహెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ సుమలత

నవతెలంగాణ-ఏటూరు నాగారం (ఐటీడీఏ)



రానున్న వర్షాకాలాన్ని దష్టిలో పెట్టుకొని సీజనల్ వ్యాధులపై ముందస్తు ప్రణాళికలు ఏర్పాటు చేస్తున్నట్లు వైద్యాధికారి సుమలత తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా రోహిర్ వైద్యాధికారి డాక్టర్ అంగడి సుమలత 'నవ తెలంగాణ' నిర్వహించిన ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడారు.

ప్రతిరోజు ఆసుపత్రికి చికిత్స కోసం ఎంతమంది వస్తున్నారు?

డాక్టర్: చికిత్స నిమిత్తం రోజు 40నుండి 50మంది ఆసుపత్రికి వస్తున్నారు. వారిని పరీక్షించి మందులు అందించి, మెరుగైన వైద్యం అందిస్తున్నాం. దీంతో పాటు వారు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేస్తున్నాం.

ఆస్పత్రిలో వైద్యపరమైన పరికరాలు అన్ని ఉన్నాయా?

డాక్టర్ : ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం వైద్య పరమైన అన్ని పరికరాలు అందుబాటులో ఉన్నాయి. లేని పరికరాలపై కూడా జిల్లా వైద్యాధికారులకు సమాచారం ఇచ్చి తెప్పించేందుకు ప్రయత్నిస్తున్నాం.

ఆస్పత్రిలో ఎక్కువగా ఎలాంటి వైద్య సేవలు అందిస్తున్నారు?

డాక్టర్ : ప్రతిరోజు ఓపి సేవలు, గర్భిణులకు చెకప్‌లు, చిన్నపిల్లలకు టీకాలు, వద్ధులకు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు అందిస్తున్నాం. అత్యవసర చికిత్సలు చేస్తూ వారి ఆరోగ్యం కుదుటపడే వరకు వారికి అందుబాటులో ఉంటున్నాం.

మీ ఆధ్వర్యంలో ఆసుపత్రిలో ప్రత్యేకమైన కార్యక్రమాలు ఏమైనా చేశారా?

డాక్టర్ : నా ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళ కార్యక్రమం, ప్రతి గురువారం పిఎన్‌సి క్లినిక్ నిర్వహిస్తున్నాం. జూన్ 19నుండి జులై 3వరకు పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలలో సికిల్‌సెల్, ఎనిమియా వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తున్నాం.

ఆస్పత్రి పరిధిలో ఎన్ని గ్రామాలు, ఎంత మంది జనాభా ఉన్నారు?

డాక్టర్ : మా పీహెచ్‌సీ పరిధిలో 7గ్రామ పంచాయతీలు 14 గ్రామాలు,8 గొత్తికోయ గూడాలు ఉన్నాయి. అన్ని గ్రామాలు కలిపి 22,813 జనాభా ఉన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు మీరిచ్చే సలహాలు సూచనలు ఏమిటి?

డాక్టర్ : ప్రస్తుతం వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ,టైఫాయిడ్ డయేరియా లాంటి విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉంటుంది. వీటి బారిన పడకుండా ఉండా లంటే మన చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి. పౌష్టికరమైన ఆహారం తీసుకోవాలి. పలు ఆరోగ్య సూచనలు పాటించాలి ప్రతిరోజు వ్యాయామం చేయాలి. మారుమూల గ్రామంలో సైతం వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వారికి మెరుగైన వైద్యం, మందులు అందిస్తున్నాం.

సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి

-రోగులకు సరిపడా మందులు నిల్వ ఉంచాం
-కన్నాయిగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి బి అభినవ్

నవతెలంగాణ-ఏటూరునాగారం (ఐటీడీఏ)

వర్షాకాలంలో అంటురోగాలు విష జ్వరాలపై ప్రజలకు ముందస్తు అవగాహన కల్పిస్తూ ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు కన్నాయిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి బి అభినవ్ తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా 'నవతెలంగాణ'తో అభినవ్ ప్రత్యేకంగా మాట్లాడారు. కన్నాయిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిధిలో 17గ్రామపంచాయతీలు 21,000 జనాభా ఉన్నారు. ఈ మండలానికి ఇది ఒకటే ప్రభుత్వ ఆసుపత్రి ఉండటంతో ప్రతినిత్యం రోగులు ఎక్కువ సంఖ్యలో వస్తుంటారు. వారిని పరీక్షించి మందులు అందిస్తున్నాం. నాతో పాటు స్టాఫ్ నర్స్, వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు ప్రతిరోజు గిరిజనులకు అందుబాటులో ఉంటున్నామని తెలిపారు. వర్షాకాలం చివరి వరకు ఆసుపత్రిలో రెండు అంబులెన్స్‌లు అందుబాటులో ఉంచాం. జిల్లా వైద్యాధికారుల సూచనల మేరకు 24గంటల పాటు రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించడానికి కషి చేస్తున్నాం. గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ మలేరియా టైఫాయిడ్ టీబి పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు.



విష జ్వరాలు సోకిన వారిని గుర్తించి మెరుగైన వైద్యం కోసం ఏటూరు నాగారం, ములుగు ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులకు తరలిస్తున్నాం. మారుమూల గ్రామాల్లో గొత్తి కోయ గుడాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వ్యాధులపై గిరిజనులకు అవగాహన కల్పిస్తున్నాం.

వీటితో పాటు గర్భిణులకు హెల్త్ చెకప్‌లు, చిన్నపిల్లలకు టీకాలు, వద్ధులకు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి అవసరమైన మేరకు మందులు పంపిణీ చేస్తున్నాం. జూన్ 19 నుండి జులై మూడు వరకు పాఠశాలలు,గ్రామాల్లో తిరుగుతూ సికెల్ సెల్, ఎనిమియ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ముఖ్యంగా వర్షాకాలంలో ఇంటి పరిసరాల పరిశుభ్రతపై గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్నామని వైద్యాధికారి డాక్టర్ అభినవ్ తెలిపారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-తాడ్వాయి

వానకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం అధికంగా ఉన్నందున తమ శాఖా పరంగా అప్రమత్తంగా ఉన్నామని మండలంలోని కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రంజిత్ అన్నారు. ప్రజలు కూడా వ్యక్తిగతంగా శుభ్రత పాటించాలన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా 'నవ తెలంగాణ'తో కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రంజిత్ మాట్లాడారు. వానకాలంలో సీజన్ వ్యాధి వ్యాపించే అవకాశం అధికంగా ఉన్నందున ప్రజలు కూడా వ్యక్తిగతంగా శుభ్రత పాటించాలన్నారు. సీజనల్ వ్యాధులు నేపథ్యంలో నవతెలంగాణ ఇంటర్వ్యూలో పలు అంశాలు వివరించారు.

నవతెలంగాణ : సీజన్ వ్యాధులు వ్యాపించకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

డాక్టర్: దోమలతో డెంగీ మలేరియా చికున్ గన్యా, ఫైలేరియా, జికా వైరస్,



మెదడు బాబు తదితర వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. కాటాపూర్ పిహెచ్సి పరిధిలో తక్షణ స్పందన బందాలను ఏర్పాటు చేశాం, నిరంతరం 24 గంటలు అందుబాటులో ఉండి దోమల నివారణ నిల్వనీటిలో సంతానోత్పత్తి నివారణకు మందుల పిచికారి చేస్తాం అన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహిస్తున్నాం.

నవతెలంగాణ : డెంగీ, మలేరియా కేసులు నమోదు అయ్యాయా ? వాటిపై మీ చర్యలు ఏమిటి ?

డాక్టర్: కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో డెంగీ మలేరియా కేసులు ఎక్కువగా నమోదు కాలేదు. ఎక్కడున్నావ్ ఒక కేసు నమోదు అయితే అక్కడ మెరుగైన చికిత్సలు అందించాం. నేపథ్యంలో పరిధిలోని ఆశా కార్యకర్తలతో ఇంటింటా జ్వరం సర్వే చేపట్టాం. అవసరమైన వారికి రక్త పరీక్షలు నిర్వహించి వైద్యం అందిస్తాం. కొన్ని ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాం.

నవతెలంగాణ : సీజనల్ వ్యాధులకు పీహెచ్సీలు, పల్లె దావఖానాల సన్నద్ధత ఏమిటి?

డాక్టర్: పూర్తిస్థాయి సన్నదంగా ఉన్నాయి. అన్ని రకాల మందులు నిల్వలు ఉన్నాయి. మలేరియా డెంగీ తదితర వ్యాధుల నిర్ధారణకు సంబంధించిన కిట్లు అందు బాటులో ఉంచాం. దోమల నివారణకు పిచికారి ద్రావణాలు ఉన్నాయి.

నవతెలంగాణ : వసతి గృహాల్లోని విద్యార్థుల ఆరోగ్యపరంగా మీరిచ్చే సలహాలేమిటి ?

డాక్టర్: గురుకులాలు, హాస్టళ్లో, పాఠశాలలో ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తాం. ఇందుకోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నాం. ఈ నెల మొదటి వారంలో క్యాంపులు ప్రారంభిస్తాం అవసరమైతే రక్త పరీక్షలు చేస్తాం.ఆకుకూరలు శుభ్రంగా ఉండేవి కొనుక్కోవాలి. చేతుల శుభ్రత అతి ముఖ్యం.



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : డాక్టర్ గోపీనాథ్

నవతెలంగాణ-ధర్మసాగర్

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని స్థానిక వైద్యాధికారి గోపీనాథ్ ఆదివారం మండల ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వర్షాకాలంలో ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. గడ్డి, పిచ్చిచెట్లు, చెత్తాచెదారం లేకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. నీటినిల్వలు, మురుగు నీటి నిల్వలతో దోమలు, ఈగలు వృద్ధి చెంది వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. కలరా, టైఫాయిడ్ వంటి విషజ్వరాల భారిన పడే అవకాశం ఉందని తెలిపారు. అంతేకాకుండా ఇంటి పరిసర ప్రాంతాలలో టైర్లు, పాత ఇనుము, తదితర నీరు నిల్వ ఉండే వస్తువులను తొలగించాలని సూచించారు. నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని అన్నారు. నిల్వ ఉన్న నీళ్ల వల్ల దోమల విపరీతంగా పెరిగే ప్రమాదం ఉందని, వాటి వల్ల బోదకాలు, విష జ్వరాలు విజృంభిస్తాయని వివరించారు. తాజాగా ఉండే కూరగాయలతో పాటు పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. రోగాలను దరిచేరకుండా ప్రతి ఒక్కరూ ఉదయం సాయంత్రం వ్యాయామం, వాకింగ్ లాంటివి చేయాలన్నారు. నిత్య జీవితంలో యోగా అతిముఖ్యమైందన్నారు. దీర్ఘకాల వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తలు పాటించాలని మండల ప్రజలకు ఆయన సూచించారు.

అప్రమత్తతోనే ఆరోగ్యం...



కాళేశ్వరం పీహెచ్‌సీ వైద్యాధికారి సుస్మిత

నవతెలంగాణ-మహాదేవపూర్

వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అప్రమత్తతోనే ఆరోగ్యంగా ఉంటారని మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ టి సుస్మిత అన్నారు ఆదివారం డాక్టర్ నవ తెలంగాణతో మాట్లాడుతూ మండల ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు వహించాలని వర్షాకాలంలో వచ్చి డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ లాంటి వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వర్షాకాలంలో నీటిని నిల్వ ఉండకుండా చూడాలన్నారు నీరు నిల్వ ఉండటంతో దోమలు వద్ధి చెంది విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉంటుందని ఇంటి పరిసరాలను దోమల అభివద్ధి నివారణ చర్యలు తీసుకోవాలని సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఉన్నారు. కాచి చల్లార్చిన నీటి మాత్రమే త్రాగాలని నిల్వ ఉన్న మాంసాహారం తో పాటు ఏ ఇతర పదార్థాలను తినకూడదని అన్నారు దోమతెరలను ఉపయోగించుకోవాలని ఎవరికీ ఏ విధమైన అనారోగ్య సమస్యలు వచ్చిన ఆలస్యం చేయకుండా ఆసుపత్రికి తరలించా లని అశ్రద్ధ వహిస్తే ప్రాణాపాయస్థితి ఏర్పడుతుంది అన్నారు.

పేదలకు మెరుగైన వైద్యమే లక్ష్యం

నవతెలంగాణ - ఆత్మకూరు

'ఆత్మకూరు పీహెచ్‌సీ పరిధి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే మా లక్ష్యం. ఆ దిశగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలతోపాటు అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నాం.' అని ఆత్మకూర్ పీహెచ్‌సీ వైద్యాధికారిని కలుకుల స్పందన అన్నారు. డాక్టర్స్‌డే సందర్భంగా ఆమె నవతెలంగాణతో ముచ్చటించారు. వివరాలు ఆమె మాటల్లోనే...

నవతెలంగాణ : ఆత్మకూరు పీహెచ్‌సీ పరిధి రోగుల వివరాలు తెలపండి ?

డాక్టర్ స్పందన : మండలవ్యాప్తంగా 19 గ్రామాల్లో 36,000మంది జనాభా ఉంది. ప్రతి రోజు పీహెచ్‌సీ ఓపీ కేసులు 60 నుంచి 70వరకు, ఇన్ పెషేంట్స్ 3నుంచి 4గరు వరకు ఉంటోంది. వారికి అనుగుణంగా ఆస్పత్రిలో అన్ని రకాల మందులు, ఇన్ జంక్షన్లు అందుబాటులో ఉన్నాయి. ఆస్పత్రికొచ్చే రోగులకు నిరంతరం వైద్య సేవలు అందిస్తున్నాం.

నవతెలంగాణ : వైద్యులు, వైద్య సిబ్బంది తదితర పోస్టుల కొరత ఏమైనా ఉందా ?

డాక్టర్ స్పందన : ఒక డాక్టర్, ఒక ల్యాబ్ టెక్నీషియన్, ఇద్దరు స్టాఫ్ నర్సులు అవసరం ఉంది. ఈ విషయం ఉన్నతాధికారులకు నివేదిక అందజేశాం. ఆస్పత్రిలో అన్ని రకాల పరికరాలు అందుబాటులో ఉన్నాయి. అన్ని రకాల పరీక్షలు చేసేందుకు ఈక్విప్‌మెంట్స్ కూడా ఉన్నాయి.



పీహెచ్‌సీ వైద్యాధికారిని కలుకుల స్పందన

నవతెలంగాణ : పీహెచ్‌సీ పరిధిలో మీరందించే వైద్య సేవలు ?

డాక్టర్ స్పందన : స్థానిక ఆస్పత్రిలో కుక్కలు, కోతులు, తేలు, పాము కాటుకు ఇలా అన్ని రకాల చికిత్సతో పాటు సోమవారం, శుక్రవారం గర్భిణులకు చికిత్స అందిస్తున్నాం. బుధవారం, శనివారం చిన్న పిల్లలకు టీకాలు వేస్తున్నాం. గురువారం డెలివరీ మహిళలకు, వద్దులకు చికిత్స అందిస్తున్నాం. మంగళవారం ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా మహిళలకు ఎనిమిది రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నాం.

నవతెలంగాణ : అత్యవసర చికిత్సలు అందుబాటులో ఉన్నాయా ?

డాక్టర్ స్పందన : ఇక్కడి పీహెచ్‌సీ జాతీయ రహదారి-163పై ఉంది. రాత్రి వేళల్లో ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయన్నది వాస్తవమే. కానీ, రాత్రి వేళల్లో పనిచేయడానికి సరిపడా స్టాఫ్ లేరు. దీంతో అత్యవసర సేవలు అందించలేకపోతున్నాం.

నవతెలంగాణ : మీ ఆధ్వర్యంలో నూతన కార్యక్రమాలేమైనా చేపడుతున్నారా ?

డాక్టర్ స్పందన : మండలంలోని అన్ని గ్రామాల్లో దీర్ఘకాలిక వ్యాధుల నిర్ధారణ కోసం 30 సంవత్సరాలు పైబడిన వారికి ప్రత్యే పరీక్షలు నిర్వహిస్తున్నాం. అలాగే సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్నాం. ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నాం.

నవతెలంగాణ : చివరగా మండల ప్రజలకు మీరిచ్చే సూచనలు, సలహాలు ?

డాక్టర్ స్పందన : సబ్ సెంటర్లలో ఆయా గ్రామాల్లో ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటారు. వారి వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలి. మెరుగైన ఆరోగ్యం కోసం వ్యక్తిగత,పరిసరాల పరిశుభ్రత పాటించాలి. అలాగే ప్రజలు ఏదైనా అనారోగ్య సమస్యల బారిన పడితే వెంటనే స్థానిక పీహెచ్‌సీలో సంప్రదించి వైద్యుల సలహాలు, సూచనలు పాటించాలి.అలాగే సమతుల్యమైన ఆహారం తీసుకోవాలి. వర్షాకాలంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ నీటి నిల్వలు ఉండకుండా ఇంటి పరిసరాల్లో శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి. ఎమర్జెన్సీ సమయంలో ప్రాథమిక చికిత్స పొందాలి.

కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ వైద్య సేవలు



నవతెలంగాణ-భూపాలపల్లి

పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు దవాఖానల్లో ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్మించిన జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో కార్పొరేట్ స్థాయి వైద్యం అందుతోంది. జిల్లాతో పాటు పొరుగు జిల్లాలకు చెందిన గర్భిణులు, రోగులు ఇక్కడికి వచ్చి వైద్యం చేయించుకుంటున్నారు. మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ప్రైవేట్‌కు ధీటుగా వైద్యం అందుతున్నాయి. ఔట్ పేషెంట్ బ్లాక్‌లోనూ అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. మాతా-శిశు సంరక్షణ కేంద్రం ద్వారా తల్లీబిడ్డలకు వైద్య సేవలు అందుతుండగా మరో వైపు ఔట్ పేషెంట్ బ్లాక్‌లో ఆర్థో, జనరల్ సర్జన్, పీడియాట్రిక్ సేవలు అందుతున్నాయి. అత్యాధునిక ఐసీయూ యూనిట్‌ను నెలకొల్పడంతో పాటు పేషెంట్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆక్సిజన్ ప్లాంట్‌ను నెలకొల్పారు. జిల్లా ఆసుపత్రిలో పోస్టుమార్టం సేవలు కూడా ప్రారంభమయ్యాయి. గతంలో ఈ ఏరియాలో ఎలాంటి మరణాలు సంభవించినా పోస్టుమార్టం కోసం పరకాలలోని సివిల్ దవాఖానకు తరలించేవారు. దీంతో పోస్టుమార్టం జాప్యంతో మృతుల బంధువులు పడిగాపులు పడాల్సిన పరిస్థితి ఉండేది. ప్రస్తుతం భూపాలపల్లిలో పోస్టుమార్టం సేవలు అందుతుండడంతో ఆ ఇబ్బందులు తప్పాయని, అలాగే మెరుగైన వైద్య సేవలు అందు తున్నాయని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు.

మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జిల్లా కేంద్రంలోని 100 పడకల ఆసుపత్రికి సుదూర ప్రాంతాల నుండి వివిధ రకాల వైద్య సేవలకు వచ్చే ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు పాటుపడుతున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. ఆస్పత్రిలో సదుపాయాలు, రోగి సహాయకుల కోసం మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్టు తెలిపారు.సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలపై ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నామన్నారు. మారుమూల ప్రాంతాల్లో నివసించే ప్రజలకు సైతం ప్రభుత్వ వైద్య సేవలు అందించేలా చూస్తున్నామన్నారు. కార్పొరేట్ హాస్పిటల్‌కు ధీటుగా వైద్య సేవలు అందించేందుకు తమవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ గ్రామాల నుండి వైద్య సేవలకు వచ్చే ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండేలా నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అనేక రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని, వైద్య సేవలకు ప్రజలు ప్రయివేటు హాస్పిటల్ కు వెళ్లకుండా ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చేలా అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. అలాగే ప్రభుత్వ హాస్పిటల్‌లో సాధారణ ప్రసవాలు జరిగేలా అవగాహనా సదస్సులతోపాటు, వైద్య అధికారులకు సలహాలు సూచనలు అందజేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా వైద్య సేవలకు అవసరమయ్యే పరికరాలు, ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు కోసం కృషి చేస్తున్నామని, ప్రజలందరూ ప్రభుత్వ వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



అప్రమత్తంగా ఉండాలి : డాక్టర్ పూజెం రామారావు




నవతెలంగాణ-మహాదేవపూర్

వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహాదేవపూర్ మండలం అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పూజెం రామారావు అన్నారు. ఆదివారం ఆయన నవ తెలంగాణతో మాట్లాడుతూ మండల ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు వహించాలని, వర్షాకాలంలో వచ్చే డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ లాంటి వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వర్షాకాలంలో నీటిని నిల్వ ఉండకుండా చూడాలన్నారు. నీరు నిల్వ ఉండడంతో దోమలు వృద్ధి చెంది విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉంటుందని అన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమల నివారణ చర్యలు తీసుకోవాలని అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఉన్నారు. కాచి చల్లార్చిన నీటి మాత్రమే తాగాలని నిల్వ ఉన్న మాంసాహారంతో పాటు ఏ ఇతర పదార్థాలను తినకూడదని అన్నారు. దోమతెరలను ఉపయోగించుకోవాలని, ఎవరికీ ఏ విధమైన అనారోగ్య సమస్యలు వచ్చినా ఆలస్యం చేయకుండా ఆస్పత్రికి తరలించాలని అశ్రద్ధ వహిస్తే ప్రాణాపాయస్థితి ఏర్పడుతుందని అన్నారు.


డాక్టర్స్ డే శుభాకాంక్షలు
Challa Nihira Sai Reddy
Challa Vamika Reddy
Challa Abhilash Reddy
M.B.B.S , MD(General Medicine)
Mdl. Nekkonda , Dist. Warangal



జిల్లా ప్రజలకు, వైద్యులకు, అధికారులకు, మిత్రులకు...
డాక్టర్స్ డే
శుభాకాంక్షలు
డా|| జి. మురళీధర్
Deputy DM & HO
తొర్రూర్ - మహబూబాబాద్ జిల్లా


Amrutha
Children's Hospital
FACILITIES AVAILABLE
Fully Equipped Paediatric and Neonatal Intensive care units
Full Time Neonatologist (DM) Available
Aarogyasri & EHS Available
Aarogya Bhadratha
ESI Facility Available (Paediatric Surgeries only)
Private Insurances (TPA available)
డాక్టర్స్ డే
శుభాకాంక్షలు
24/7 Emergency Services
Dr. G. RAMESH
MD(Paediatric)
ROAD NO. 2 & 3, KISHANPURA, HANAMKONDA
Contact : 0870-2568944 / 7207204546 / 8686058586



జనగామ జిల్లా వైద్యులకు, అధికారులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు...
డాక్టర్స్ డే శుభాకాంక్షలు
Happy Doctor's Day
డా|| కోటేష్
లోహిత్ దంత వైద్యశాల
రాజీవ్ చౌరస్తా, జనగాం రోడ్, పాలకుర్తి
సెల్ : 6304062445, 9177655448
లోహిత్ దంత వైద్యశాల
రోహిత్ పిల్లల వైద్యశాల ఎదురుగా, చింతలపల్లిరోడ్, తొర్రూర్
సెల్ : 9063522658, 9177655448


ఆదిత్య హాస్పిటల్స్
డయాబెటిక్ & జనరల్
సెల్ : 7997912636, 9247200268
పాము కాటు - ప్రమాదం
డాక్టర్స్ డే
శుభాకాంక్షలు
పాము కరిసిన వెంటనే వ్యక్తిని ఆసుపత్రికి తరలించాలి
పాము కరచిన చోట ఎలాంటి చికిత్స చేయరాదు
పాము కరిచిన వ్యక్తికి మంత్రాలు, నిమ్మకాయలు, మిరపకాయలు లాంటి వాటితో ఎలాంటి వైద్యం చేయరాదు
నాగుపాము, కట్లపాము, రక్తపింజర పరిసరాలలో ఉండే విషసర్పాలు
పంట పొలాలలకు వెళ్లేటప్పుడు రైతులు బూట్లు, గౌజులు టార్చ్‌లైటలను వినియోగించుకోవాలి
ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న మెరుగైన వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోండి.
కల్నల్ డా|| మాచర్ల బిక్షపతి
MBBS, MB,
Physician (Internal Medicine)
జనరల్, కార్డియాలజీ, చర్మవ్యాధులు న్యూరో మరియు అత్యవసర వైద్య సేవలు


డాక్టర్స్ డే శుభాకాంక్షలు
దేశం, కుల, మత, భాష, వయస్సుతో సంబంధం లేకుండా మనం చేతులెత్తి కాపాడమని అడిగే మనిషి ఒక్కరే.. అతనే డాక్టరు..
డా|| ఎల్.లక్ష్మీనారాయణ నాయక్ గార్కి మరియు మా డాక్టర్స్ అందరికీ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు..
డా|| ఎల్.లక్ష్మీనారాయణ నాయక్
MS (DCH), జనరల్ సర్జన్
శ్రీసాయికృష్ణ నర్సింగ్ హోమ్
(50 పడకల మల్టీస్పెషాలిటి హాస్పిటల్)
బస్‌డిపో వెనుక, జనగామ
డా|| యం.వినయ్‌కుమార్
MBBS, D.Ortho
డా|| విక్రమ్ కుమార్
MD (Ay). Duty Doctor
24 గం||ల ఆరోగ్యశ్రీ సేవలు
ధను ఎక్స్‌రే, ఇసిజి ల్యాబ్ & మెడికల్ | సిద్ధార్థ జానా మెడికల్ శిశాశాల


శ్రీజ పాలి క్లినిక్ & డయగ్నోస్టిక్ సెంటర్
పరకాల - హనుమకొండ
పరకాల పట్టణ వైద్యులకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
డాక్టర్స్ డే శుభాకాంక్షలు
Happy National Doctor's Day! July-1
Dr. T. SRIKANTH
MD (Gen.Phy.)
Asst. Professor in MGM
ప్రతీ రోజు అన్ని రకముల రక్త పరీక్షలు చేయబడును
:: For Book Appointment ::
9949452754, 9989175916


Little Stars
CHILDREN'S HOSPITAL
A Complete New Born & Children Care Hospital
హుజురాబాద్ రోడ్, పరకాల , జి|| హనుమకొండ
సదుపాయాలు :
-: సౌకర్యములు :-
ICU / NICU
NEBULIZER
INCUBATOR
PHOTOTHERAPY
పరకాల పట్టణ వైద్యులకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు...
డాక్టర్స్ డే
శుభాకాంక్షలు
24/7 Emergency Services
డా|| శ్రవణ్‌కుమార్
MD (Peadiatrics)
డా|| దివ్య, MBBS
ప్రతిరోజు అన్ని రకాల వాక్సిన్లు, టీకాలు ఇవ్వబడును.
For Appointment 9346313147


సంజీవని
హాస్పిటల్
మేన్‌రోడ్, భూపాలపల్లి
24/7 Emergency Services
Happy Doctor's Day
భూపాలపల్లి పట్టణ వైద్యులకు, అధికారులకు, మిత్రులకు...
శ్రేయోభిలాషులకు...
డాక్టర్స్ డే
శుభాకాంక్షలు
We Care for Your Health

వసతి గృహాల్లో ఎస్ఎఫ్ఐ సర్వే

నవతెలంగాణ-గోవిందరావుపేట

వసతి గహాలు శిథిలావస్థకు చేరుతుండడంలో విద్యార్థులు చదవలేక ఇబ్బందులు పడుతున్నారని ఎస్ఎఫ్ఐ మండల నాయకులు పల్లెపు విజయ్ అన్నారు. ఆదివారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు వసతి గహాల పనితీరు పై సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఎస్టీ వసతి గహం అపరిశుభ్రంగా ఉండటం వల్ల విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని అన్నారు. హాస్టల్ బిల్డింగ్ శిథిల వ్యవస్థ చేరింది వర్షం పడటం వలన బిల్డింగ్ పేచ్చులు పెచ్చులు పగిలి విద్యార్థుల పైన పడే అవకాశాలు



ఉన్నాయి. రెగ్యులర్ వార్డెన్ నియమించాలని డిమాండ్ చేశారు. నీళ్ల లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాంపౌండ్ వాల్ లేక హాస్టల్ గదిలలోకి విష పురుగులు వస్తున్నాయన్నారు. దానితో పాటు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు పూర్తిస్థాయిలో ఫ్యాన్లు లేక దోమల తీవ్రంగా కుడుతున్నాయన్నారు. ఇదిలా ఉంటే మలేరియా డెంగ్యూ జ్వరాలు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. హాస్టల్ గ్రౌండ్లో నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు ఎక్కువగా కుట్టే అవకాశాలు ఉన్నాయని,విద్యుత్తు వైరింగ్ దెబ్బతిందని, ఏ సమయంలోనైనా విద్యార్థులకు విద్యుత్‌తో ప్రమాదం పొంచి ఉందన్నారు. వెంటనే పేద మధ్యతరగతి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాకేష్, శివ, అశోక్, రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.



రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

-జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్‌రావు

నవతెలంగాణ-పర్వతగిరి

రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని వరంగల్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్రావు అన్నారు. వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో ఆదివారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి స్వగహం వద్ద కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్‌రావు, వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, జిల్లా నాయకులు పొశాల వెంకన్నగౌడ్ హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ అని,గత కాంగ్రెస్ హయాంలో ఏకకాలంలో లక్ష రూపాయల పంట రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. ఇప్పుడు కూడా సీఎం రేవంత్‌రెడ్డి రైతు డిక్లరేషన్ ద్వారా రైతు రుణమాఫీ చేస్తానని చెప్పిన హామీ కూడా నెరవేరుస్తూ కేబినెట్ ఆమోద ముద్రతో రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని ఆదేశాలు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ గొప్పతనం అని అన్నారు. ఏకకాలంలో రైతులకు రూ.2 లక్షల పంట రుణమాఫీ చేస్తానని నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నియోజకవర్గ రైతుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండౌతపురం మాజీ సర్పంచ్ మరుపట్ల సాయికుమార్, దమ్మన్నపేట గ్రామ పార్టీ అధ్యక్షులు చీర బోయిన రాజు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 9,10న రాజకీయ శిక్షణ తరగతుల

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఈ నెల 9, 10 తేదీల్లో జరుగుతున్న రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సీపీఐ వరంగల్ మండల కార్యదర్శి బుస్సా రవీందర్ పిలుపునిచ్చారు. ఆదివారం కాశిబుగ్గలోని అంబేడ్కర్ జంక్షన్‌లో శిక్షణ తరగతుల పోస్టర్‌ను రవీందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ శిక్షణ తరగతుల ద్వారా కొత్త పాత వారికి శిక్షణ ఇస్తూ కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతం, ప్రజా సమస్యలపై పోరాటాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలపై అవగాహన కల్పిస్తూ ప్రజా పోరాటాలకు సన్నద్ధం చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి గుండె బద్రి నాయకులు సంద్ర కుమార్, మీదిడి అశోక్, రమేష్, ఎండీ కాసిం, రహేలా, స్వప్న, వెంకన్న దేవరాజ్, ఐలయ్య లక్ష్మి, అనూష పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నుంచి ముగ్గురు సస్పెండ్

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని పెద్దకోర్పోల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మెండే రవి, దయ్యాల ఐలయ్య, బిర్రు కమలహాసన్ అనే ముగ్గురు వ్యక్తులు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు బక్కి అశోక్ తెలిపారు. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను ఆరు నెలల పాటు సస్పెండ్ చేస్తున్నటట్లు ప్రకటించారు. నేడు పెద్దకోర్పోల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమన్న అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రామాలయం కమిటీ చైర్మన్ కోమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి, చల్లా పాపిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మైపాల్‌రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు గై లక్ష్మణ్, కక్రచెన్నారెడ్డి, పడాల రవి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు జరిగాయి. మండలంలోని గుగులోతుతండా గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామ పార్టీ అధ్యక్షులు గుగులోతు చందునాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి వార్డు మెంబర్లు ముఖ్య నాయకులతో పాటు 30మంది తండా వాసులు మండల పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు. అనంతరం శ్రీనివాస్ నాయక్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను చూసి ప్రజలంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారన్నారు. పార్టీలో చేరిన వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందని, కొత్త పాత విభేదాలు లేకుండా అందరం కలిసి పార్టీ అభివద్ధికి కషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా బానోత్ స్వామి, గుగులోత్ బద్రు, వెంకన్న, మాత్రు, వాంకుడోత్ శీను, విక్రమ్, రాజకుమార్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బానోత్ భాస్కర్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ రంగు జనార్దన్, పోకల శంకర్, సాంబయ్య, సుధాకర్, పూర్ణచందర్, పాపారావు తదితరులు పాల్గొన్నారు.



బాలుడిపై వీధి కుక్కల దాడి

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలోని ఎన్టీఆర్‌నగర్‌లో ఆదివారం ఓబాలుడిపై వీధి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. ఎన్టీఆర్ నగర్ కాలనీకి చెందిన జన్ను బాషిక్ (9) అనే బాలుడు ఆదివారం ఉదయం ఇంటిముందు ఆడుకుంటున్న సమయంలో వీధి కుక్కలు ఒక్కసారి మూకుమ్మడిగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. దీంతో బాలుడిని తల్లిదండ్రులు వెంటనే భాషిక్‌ను ఎంజీఎం హాస్పిటల్‌కు తీసుకెళ్లి చికిత్స చేయించారు. ఎన్టీఆర్ నగర్ లో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉందని ఆదివారం తన కుమారుని తోపాటు మరో ముగ్గురిని వీధి కుక్కలు కరిచి గాయపరిచాయని బాలుడి తండ్రి జన్ను మధుకర్ ఆవేదన వ్యక్తం చేశారు. వీధి కుక్కల బెడద నివారించాలని గతంలో అనేకసార్లు అధికారులకు విన్నమించిన పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి ఎన్టీఆర్ నగర్‌లో కుక్కల బెడద నివారించాలని విజ్ఞప్తి చేశారు.

గౌస్‌కు కాంగ్రెస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రానికి చెందిన ఎండీ గౌస్‌పాషా గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్లో చికిత్స పొంది ఇంటికి వచ్చిన సందర్భంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌస్‌ను పరామర్శించి ఆయనకు మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, మాజీ ఉప సర్పంచ్ రంగు జనార్ధన్,నాయకులు కంటెం సుధాకర్, జంగ సాంబయ్య, పోకల శంకర్, మండ రవి, పాపారావు, గడ్డం బాబు తదితరులు ఉన్నారు.

వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిపై..

నీలి నీడలు..

అంచనా వ్యయం పెంపుపై సందేహాలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణంపై నీలినీడలు అలుముకున్నాయి. గత ప్రభుత్వం 24 అంతస్తుల ఆసుపత్రి భవన నిర్మాణాన్ని 18 నెలల్లో పూర్తి చేస్తామని ప్రకటించినా ఆ భవనం 2023 సెప్టెంబర్ నాటికి పూర్తి కావాల్సి వుండగా పూర్తి కాలేదు. ఇదిలావుంటే ఆసుపత్రి భవనాన్ని 12అంతస్తుల కంటే ఎక్కువ అంతస్తులకు అనుమతులు ఇవ్వరని రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ తాజాగా వ్యాఖ్యానించడం చర్చనీయాంశంగా మారింది. రోగులను 12అంతస్తుల కంటే పైన వుంచి వైద్యసేవలందించడం సరైంది కాదనే చర్చ జరుగుతుంది. ఏదేమైనా రూ.1,100కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న ఈ భవనాన్ని మౌళిక ఆదేశాలతోనే రూ.1,725 కోట్లకు పెంచినట్లు సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనలో బహిర్గతమైంది. ఏకంగా రూ.626కోట్ల అంచనాలను మౌఖిక ఆదేశాలతో పెంచడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. 24అంతస్తుల భవనంలో 12అంతస్తుల్లో ఆసుపత్రిని నడిపిస్తే మిగిలిన భవనంలో ఏం చేస్తారనేది చర్చకు దారితీసింది. ఈ విషయంలో సీఎం సలహా తీసుకుంటామని సైతం మంత్రి వ్యాఖ్యానించడం హాట్ టాపిక్‌గా మారింది.

వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవన నిర్మాణం నత్తనడకన సాగుతుంది. గత ప్రభుత్వం 18నెలల్లో అంటే సెప్టెంబర్ 2023 నాటికి పూర్తి చేస్తామని ప్రకటించినా, నేటికీ పూర్తి కాలేదు. వరంగల్ సెంట్రల్ జైలును కూల్చివేసి దాని స్థానంలో 24అంతస్తుల వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవనాన్ని రూ.1,100 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్నారు. ఎల్ అండ్ టి సంస్థ ఈ పనులను చేస్తుంది. 1,750 పడకల ఆసుపత్రిగా దీన్ని నిర్మిస్తున్నారు. 300 పడకలు ఐసియు యూనిట్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ ఆసుపత్రిలో 34 విభాగాలను ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. 16.50 లక్షల చదరపు అడుగుల స్థలంలో ఈ భవనం వుండనుంది. అనెస్తీషియా, డెర్మటాలజీ, న్యూరాలజీ, ఆర్థోపెడిక్స్, సైకియాట్రి, పల్మోనరీ మెడిసిన్, రేడియాలజీ, బయో కెమిస్ట్రీ, మైక్రో బయోలజీ, పాథాలజీ తదితర విభాగాలను ఏర్పాటు చేయనున్నారు. 25 మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లను ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు. వరంగల్‌ను హెల్త్ హబ్ చేస్తామని గత ప్రభుత్వం ప్రకటన చేసి కాకతీయ మెడికల్ కాలేజీ, ప్రాంతీయ నేత్ర వైద్యశాల, ఎంజిఎం ఆసుపత్రిల మధ్యనున్న సెంట్రల్ జైలును తొలగిస్తే మొత్తం హెల్త్ సిటీని చేయొచ్చని గత ప్రభుత్వం భావించింది. వరంగల్ సెంట్రల్ జైలును తొలగిస్తే మొత్తం వరుసగా కాకతీయ మెడికల్ కాలేజీ, ప్రాంతీయ నేత్ర వైద్యశాల, ఎంజిఎం ఆసుపత్రి వరుసగా అన్నీ ఇవే వుండనున్నందునా వరంగల్ సెంట్రల్ జైలును కూల్చివేసి దాని స్థానంలో 24 అంతస్తుల భవనాన్ని నిర్మించి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. ఈ నిర్ణయం నేపథ్యంలో వరంగల్ సెంట్రల్ జైలును యుద్ధప్రాతిపదికన కూల్చివేసి దాని స్థానంలో సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి భవనానికి నాటి సీఎం కేసీఆర్ శంకుస్థాపన



చేశారు. ఎల్ అండ్ టి సంస్థ ఈ భవన నిర్మాణ పనులను దక్కించుకుంది. ఈ పనులు పురోగతిలో వున్నాయి.

పెరిగిన అంచనాలు..

వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ అంచనా వ్యయాన్ని రూ.1100 కోట్లు నుండి రూ.1,726 కోట్లకు పెంచడం సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనలో బహిర్గతమైంది. ఏకంగా రూ.626 కోట్లు అంచనా వ్యయం పెరగడం సందేహాలకు తావిచ్చింది. ఈపిసి విధానంలో అంచనా వ్యయాన్ని పెంచడానికి అవకాశం లేకపోవడం, ఈ అంచనా వ్యయాన్ని కేవలం మౌఖిక ఆదేశాలతోనే పెంచినట్లు తెలియడంతో సీఎం సీరియస్ అయ్యారు. దీనిపై విచారణకు కూడా ఆదేశించారు. ఈ భారీ ప్రాజెక్టులో ఎలాంటి అవకతవకలు జరిగినా రాష్ట్ర ప్రభుత్వం ఊరుకునే అవకాశం లేదు.

మంత్రి వ్యాఖ్యలతో సందేహాలు..

రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణంపై చేసిన వ్యాఖ్యలు సందేహాలకు తావిచ్చింది. సీఎం పర్యటనకు ముందు ఏర్పాట్లపై జరిగిన సమావేశం అనంతరం మంత్రి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవన నిర్మాణంలో 12అంతస్తుల వరకే రోగుల సౌకర్యార్థం ఆసుపత్రిని నడిపే అవకాశముంటుందని నియమ,నిబంధనలు చెబుతున్నాయని, దీంతో ఈ భవనంపై సీఎం సలహా తీసుకుంటామని చెప్పారు. దీంతో ఈ భవనంలో ఆసుపత్రిని ప్రారంభిస్తారా ? లేక ఇంకా ఇతర ప్రభుత్వ శాఖలకేమైనా కేటాయిస్తారా ? అన్న చర్చ సాగుతుంది. సీఎం పర్యటనలో మాత్రం దీనిపై ఎలాంటి చర్చ జరుగలేదని తెలుస్తుంది. ఏదేమైనా మరో 45రోజుల్లో సీఎం మరోమారు వరంగల్‌లో అన్ని అభివృద్ధి కార్యక్రమాలపై పూర్తిస్థాయి సమీక్షా సమావేశం నిర్వహిస్తానని చెప్పడం గమనార్హం. దీంతో అధికారులు సైతం సమావేశంలో సీఎం ఆదేశాలను యుద్ధప్రాతిపదికన అమలు చేయడానికి సన్నద్ధమవుతున్నారు. 24 అంతస్తుల భవన నిర్మాణమైతే పురోగతిలో వుంది. కానీ ఇదే స్థలంలో కూల్చివేసిన వరంగల్ సెంట్రల్ జైలు భవన నిర్మాణాన్ని నేటికీ ప్రారంభించకపోవడం గమనార్హం.

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలి

తెలంగాణ రైతు సంఘం

రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వెంకటరెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

అర్హులైన రైతులందరికీ ప్రభుత్వం రుణమాఫీ వర్తింపచేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం మండలం కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ సమావేశం గుండు రామస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వెంకటరెడ్డి హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ఆగస్టు 15 వరకు 2లక్షల రుణమాఫీ మాఫీ చేస్తామని పేర్కొన్నారు అయితే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ యోజన పథకంలోని గైలెన్స్ ఆధారంగా అమలు చేస్తామని పేర్కొన్నారు. దీనివల్ల అర్హులైన రైతులందరికీ ఇది వర్తించదని, ధరణి పట్టాదారులకు మాత్రమే ఇది వర్తిస్తుందని, ఏజెన్సీలో అనేక మంది రైతులకు పట్టాలు లేక పహాని ద్వారా, మీసేవ పహాని, ద్వారా అనేక మంది రైతులు బ్యాంకులలో రుణాలు తీసుకున్నారు. తెలంగాణ వ్యాప్తంగా అదిలాబాదు నుండి భద్రాచలం వరకు ఏజెన్సీ ఏరియాలలో ఈ సమస్య ఉన్నందన రైతు



ప్రయోజనాలు దష్టిపెట్టుకొని ప్రభుత్వం బ్యాంకులలో వ్యవసాయం పేరుతో తీసుకున్న అన్ని రకాల అప్పులను అర్హులైన రైతులందరికీ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఎత్తున రైతుల సమీకరించి ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు తీగల ఆదిరెడ్డి, సామచంద్రారెడ్డి కన్నోజు సదానందం, ఖ్యాతం సూర్య నారాయణ, సప్పిడి ఆదిరెడ్డి, కాపకోటేశ్వరరావు మారబోయిన సారయ్య పాల్గొన్నారు.

ఆర్థికాభివృద్ధి దిశలో పాకాల మహిళా బ్యాంకు

స్వయం ఉపాధి అవకాశాల మెరుగు కోసం రుణాలు

పాకాల మహిళా బ్యాంకు 23వ వార్షికోత్సవంలో పెండె రాజేశ్వరీ

నవతెలంగాణ-నర్సంపేట

పాకాల మహిళా బ్యాంకు ఆర్థిక పరిపుష్టత సాధించుకొంటూ స్వయం ఉపాధి కోసం రుణాలు అందిస్తుందని బ్యాంకు అధ్యక్షురాలు పెండెం రాజేశ్వరీ అన్నారు. ఆదివారం పాకాల మహిళా బ్యాంకు 23వ వార్షిక మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేశ్వరీ మాట్లాడుతూ సభ్యుల పరస్పర సహకారంతో స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామన్నారు. 3వేల మంది పైగా సభ్యులు ఉన్న సంఘం ఈ వార్షిక సంవత్సరంలో రూ.25లక్షల నికర లాభం ఆర్జించిందన్నారు. రూ.6 కోట్లతో వివిధ రుణాలను అందించి సభ్యులకు అండగా నిలిచిందని చెప్పారు. ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి పాడి గేదెలు, వివిధ వ్యాపార రుణాలు, వ్యవసాయ రుణాలను సభ్యులకు అందిస్తున్నామని తెలిపారు. సంఘంపై నమ్మకం వల్ల ఫిక్స్ డిపాజిట్‌లు పెరిగాయని మహాసభ నివేదిక ద్వారా వివరించారు.భవిష్యత్‌లో సభ్యుల పరస్పర సహకారంతో



మరింత ఆర్థిక పరిపుష్టతను సాధించడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి ఇమ్మడి పద్మ, గొర్రె రాధ, గుండు శ్రీదేవి, గాదగోని నిర్మల, రాపాక మాణిక్యం, మండల పద్మ, దేవులపల్లి వాణి, బొమ్మగాని మంజుల, గుడిశాల రజిత, లీగల్ అడ్వజరీ పెండెం శివానంద్, సంఘం సిబ్బంది కీసరి విజయ, రంజిత్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని సాయిరెడ్డిపల్లె గ్రామంలో ఎస్డిఎఫ్ నిధులు రూ.4లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఎంపీటీసీ బండారుపల్లి వినయ్ కుమారి శ్రీనివాసరావు, మహిళ గ్రామ ప్రార్టీ అధ్యక్షురాలు బైకని రజిత, మాజీ వార్డు సభ్యులు రమేష్, పీసీసీ సభ్యులు రంజిత్‌రెడ్డి తదితరులతో కలిసి పనులను ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకే అధిక ప్రాధాన్యతమిస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఓరుగంటి రాములు, అధ్యక్షులు బానోత్ బిచ్చ, ఉపాధ్యక్షులు పొనుగోటి సురేష్, మేడిద సంజీవరెడ్డి, పెండ్లి యాకయ్య, యూత్ అధ్యక్షులు పెండ్లి రవి, ఉపాధ్యక్షులు లింగాల అశోక్, భానోతు రవికుమార్, నకిరెడ్డి స్వామి, రాజు, పొన్నాల స్వామి తదితరులు పాల్గొన్నారు. ఆర్అండ్‌బీ రోడ్డుపై గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారడంతో ఎమ్మెల్యే ఆర్ అండ్‌బీ



అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామస్తులు గ్రామంలోని పలు వీధుల్లో రోడ్లను మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నాయకులు చల్లా శ్రీపాల్‌రెడ్డి, కూసుమ చెన్నకేశవులు, చల్లా పాపిరెడ్డి, లావుడియా తిరుమల్, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, బోడ శ్రీకాంత్‌నాయక్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలి

నవతెలంగాణ-తాడ్వాయి



మేడారంలో సమ్మక్క-సారలమ్మ వనదేవతల గద్దెల ప్రాంగణంలో ఆదివారం పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు రామశీత ఫలం మొక్కను నాటారు. ఈ మొక్కను ప్రత్యేకంగా తీసుకొచ్చి నాటినట్లు చెప్పారు. ఈ సందర్భంగా పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలన్నారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి అన్నారు. అడవులు ఎక్కువగా ఉండటం వల్ల వాతావరణం కాలుష్యాన్ని నివారించవచ్చని, వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండుతాయి అన్నారు. విద్యార్థులు కూడా విద్యార్థి దశనుండే మొక్కలు నాటడం అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పూసల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు ముద్ర కోళ్ల సదానందం, దీప దూప నైవేద్య పూజారి దోబె నాగేశ్వరరావు, ఎండోమెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

సీతారామ మున్నూరు కాపు సంఘం

అధ్యక్షులు చామర్తపు సాంబశివరావు

నవతెలంగాణ-గోవిందరావుపేట

సీతారామ మున్నూరు కాపు సంగం అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తానని ఆ సంఘం నూతన అధ్యక్షుడు చామర్తపు సాంబశివరావు అన్నారు. ఆదివారం మండలంలోని పసర గ్రామంలో సీత రామ మున్నూరు కాపు సంఘం పసర సమావేశం ఉపాధ్యక్షుడు జీవంజి కష్ణమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు అనిశెట్టి రామకష్ణ ఆధ్వర్యంలో సంఘం యొక్క గత కార్యక్రమాలు సమీక్షించుకుని భవిష్యత్తు సంఘ అభివద్ధి కోసం కొత్త కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ముఖ్య సలహాదారులు జీవంజి కష్ణమూర్తి,అల్లూరి నాగేశ్వరరావు, సిరంగి సారయ్య, బజార్ అజయ్ నూతన కమిటీ అధ్యక్షులు:-చామర్థపు సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి కడియాల లక్ష్మణ్, కోశాధికారి పిట్టల శ్యాంప్రసాద్,ఉపాధ్యక్షులుపిట్టల కష్ణ ,సామర్తపు నాగేశ్వరరావు, రామ్మూర్తి, గాండ్ల కల్పన, సహాయ కార్యదర్శిలు త్రిపురాని వెంకటేశ్వరరావు, ఉప్పు మహేందర్, ఆకుల రవి, గోసుల రవి, కందుల రాజేశ్వరి,ప్రచార కార్యదర్శి సూరారపు రాజు కమిటీ సభ్యులు బీరెడ్డి సాంబశివ, బజార్ గంగాధర్‌రావు, మిర్యాల వెంకన్న, ఎర్రవెల్లి రాజు, ఏనే సంపత్ , ప్రచార కార్యదర్శి సూరారపు రాజులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సామర్థపు సాంబశివరావు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి అధ్యక్షునిగా ఎంపిక చేసిన సంఘం సభ్యులందరికీ పేరుపేరునా కతజ్ఞతలు తెలిపుతూ నాపై ఉంచిన నమ్మకాన్ని మమ్ము చేయకుండా సంఘం అభివద్ధి ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల నాటి హామీలను అమలు చేయాలి

తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం

ములుగు జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి

నవతెలంగాణ-తాడ్వాయి



ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేయాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘంలో జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో మూడింటిని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం హర్షనీయమని, మిగిలిన మూడింటిని కూడా త్వరలో అమలుచేసి, పేదవర్గాల సంక్షేమానికి కషి చేయాలన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదవర్గాల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని, కొత్తగా రేషన్‌కార్డులు, ఆసరా పింఛన్లు మంజూరు చేయలేదన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించి ఇస్తామని ప్రకటించిన బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం సింగిల్ బెడ్‌రూం ఇళ్లను కూడా ఇవ్వలేక పోయిందని, దీంతో పేద కుటుంబాలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో పేదవర్గా ల సమస్యలపై నిరంతరం పోరాటాలను సాగిస్తున్నామని, ఐక్య ఉద్యమాలతోనే సమస్యలను సాధించుకోవాలన్నారు. రైతాంగానికి అక్కుపత్రాలు పట్టాదారు పాసుపుస్తకం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు 2018కి పూర్వం ఉన్న రైతులను కూడా రుణమాఫీ చేయాలని, తిరిగి కొత్త రుణాలు ఇవ్వాలని పద్ద సాయం కూడా వెంటనే ఇవ్వాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ రంగానికి సరైన సాగునీటి వస్తువులు లేవన్నారు. ములుగు జిల్లాను ఆనుకొని ఉన్న గోదావరి జలాలు ములుగు జిల్లా వ్యవసాయ రంగానికి అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు పరచాలని లేకుంటే అంచలంచెలుగా ఉద్యమం ఉదతం చేస్తామని హెచ్చరించారు.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్

నవతెలంగాణ-పర్వతగిరి



ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వాటిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ సూచించారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఆదివారం ఆయన సందర్శించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్‌లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణను పరిశీలించారు. అనంతరం ట్రాఫిక్ నిబంధనలపై పలు సలహాలు సూచనలు ఇచ్చారు. రోజు రోజుకు పెరుగుతున్న ప్రమాదల నివారణకు విధిగా కషి చేయాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ఎవరైనా సురక్షితంగా తమ గమ్యాన్ని చేరుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ అంబటి నర్సయ్య, ఎస్సై ప్రవీణ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రాములు కుటుంబానికి 'సీపీఐ' చేయూత

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో రాయపురం రాములు ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆదివారం సీపీఐ నాయకులు రాములు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం 25కిలోల బియ్యం, ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఆరెల్లి ప్రభాకర్, బొడ్డుపల్లి సాయిలు, వర్ధన్నపేట సహాయక కార్యదర్శి యాదగిరి, బిక్షపతి, పిల్లల సదానందం పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
సోమవారం | జులై 01, 2024 | www.navatelangana.com

ఎంపీపీ పై మరో చీటింగ్ కేసు

నవతెలంగాణ - శాయంపేట

తెలంగాణ పట్టా పాస్ పుస్తకంలో భూమి ఎక్కిస్తానని డబ్బులు తీసుకొని భూమి ఎక్కించకపోగా, తిరిగి డబ్బులు ఇవ్వకపోవడంతో బాధితుడు ఫిర్యాదు మేరకు ఎంపీపీ పై మరో చీటింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం... మండలంలోని ప్రగతి సింగారం గ్రామానికి చెందిన చిలుకల సమ్మయ్యకు నేరేడుపల్లి గ్రామ శివారులో 4 ఎకరాల 32 గుంటల భూమి ఉన్నట్లు తెలిపారు. తెలంగాణ పట్టా పాస్ పుస్తకంలో రెండు ఎకరాల 12 గంటల భూమి మాత్రమే నమోదు కావడంతో తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగిన ఫలితం కనబడకపోవడంతో, రైతు సమ్మయ్య ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డిని సంప్రదించగా పట్టా పాస్ పుస్తకంలో భూమి ఎక్కాలంటే 50,000 చెల్లించాలని తెలిపినట్లు తెలిపారు. ఎంపీపీ మాటలు నమ్మి 50 వేలు అదే గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి వేణు అనే వ్యక్తికి ఇచ్చి ఎంపీపీకి ఇవ్వమని ఇచ్చినట్లు తెలిపారు. మూడు ఏళ్లు గడచిన పట్టా పుస్తకంలో భూమి ఎక్కకపోవడంతో తాను మోసపోయానని గ్రహించి తన డబ్బులు తనకి ఇవ్వాలని అడగడంతో రేపు, మాపు అంటూ కాలయాపన చేసినట్లు తెలిపారు. తాను మోసపోయానని గ్రహించి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా బాధితుడు ఫిర్యాదు మేరకు ఎంపీపీ తిరుపతిరెడ్డి, పెద్దిరెడ్డి వేణులపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపారు.

స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాల ఏర్పాటు

ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి



నవతెలంగాణ-పరకాల

నియోజకవర్గ యువతకు ఉపాధి అవకాశాలు పెంచేలా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేసి నియోజకవర్గ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చూస్తానని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా పర్యటనలో నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరామన్నారు. సీఎం సూచనలతో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండి నియోజకవర్గ ప్రజల అభివృద్ధికి పాటుపడాలన్నారు.

వర్షాకాల ముంపు ప్రాంతాల్లో జలమయం కాకుండా ముందస్తు చర్యలు చేప ట్టాలని అన్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో పట్టణం అభివృద్ధి చెందలేదని విమర్శించారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధుల సేకరణ చేపట్టి త్వరలోనే అభివృద్ధి జరిగే లా చేస్తానని అన్నారు. అందుకు ప్రజాప్రతినిధులు, అధికా రులు అందుబాటులో ఉండి ప్రజాసేవలో మమేకం కావా లని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొయ్యడ శ్రీనివాస్, దేవేందర్‌రెడ్డి, సోద రామకృష్ణ, కొలువురు బుర్ర దేవేందర్ గౌడ్, రూపా చందర్, చిన్నాల గోనాథ్, మచ్చ సుమన్, తదితరులు పాల్గొన్నారు.

పేదల వైద్యంపై సీఎంకు శ్రద్ధ లేదు

మాజీ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

పెద్దల వైద్యంపై ఉన్న శ్రద్ధ పేదల వైద్యంపై సీఎం రేవంత్‌రెడ్డికి లేదని మాజీ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఆదివారం హనుమకొండ బాలసముద్రం లోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, పెద్ది సుదర్శన్‌రెడ్డి, మాజీ చైర్మెన్లు నాగుర్ల వెంకటేశ్వర్లు, మర్రి యాదవ రెడ్డి, పలువురు పార్టీ నాయకులతోకలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. అజం జాహిమిల్ ను కాంగ్రెస్ మూసి వేస్తే, టీడీపీ ప్రభుత్వం ఆ మిల్స్ లోని మెషీన్స్‌ను అమ్ముకుందని అన్నారు. కానీ, కేసీఆర్ దేశంలోనే అతిపెద్ద టెక్స్టైల్ పార్కును ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. 2100 పడకలతో వరంగల్ లో 24 అంతస్థుల సూపర్ స్పెషలిటీ హాస్పిటల్‌ను కెసిఆర్ నిర్మించ తలపెడితే సీఎం కేవలం 5 నిమి షాలు చూసి అక్కడ పని చేస్తున్న కాంట్రాక్టర్లను బెదిరించడం లాంటి పనులు చేశారని ఎద్దేవా చేశారు. 2020లో నగరం వరద ముంపునకు గురైతే గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసి సమస్యను పరిష్క రించిందన్నారు. ఎంజీఎంలో అడుగు పెట్టకుండా ఓ ప్రయివేటు హాస్పిటల్ ఓపెనింగ్‌కి మాత్రం సీఎం వెళ్లారని విమర్శించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ధర్మా రెడ్డి మాట్లాడుతూ... టెక్స్టైల్ పార్క్ కోసం ఆనాడు 1300 ఎకరాలు భూ సేకరణ చేసామని, 2022 లో కేంద్రం 500 కోట్లు పీఎం మిత్ర పథకం క్రింద ఇస్తామందని, ఆ డబ్బులు మా హయాంలోనే మం జూరయ్యాయని, వీటి విడుదలకు కాంగ్రెస్ ప్రభు త్వం కృషి చేయాలన్నారు. చింతపల్లి నుండి 4 లైన్స్ రోడ్ ప్రారంభించాలని, టెక్స్టైల్ పార్క్ లో భూ ములు కోల్పోయిన రైతులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలన్నారు. స్థానిక ఎమ్మె ల్యేలు డ్రామాలు ఆపి స్మార్ట్ సిటీ నిధులపై దష్టి పెట్టాలన్నారు. టెక్స్టైల్ పార్క్ కంపెనీలలో అక్కడి రైతులకు, వారి పిల్లలకు మొదటి ప్రాధాన్యత కింద ఉద్యోగాలివ్వాలన్నారు. అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ... సీఎం పర్యటన వల్ల వరంగల్‌కు ఒరిగింది ఏమీ లేదన్నారు. 38 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రేవంత్ రెడ్డిని వ్యతిరేకిస్తున్నారని అన్నారు. సీఎం పర్యటన వల్ల రూ.3 కోట్ల ప్రజాధనం వృథా అయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



'ప్రజా పాలనలో అరెస్టులు తగవు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

'ప్రజా పాలనలో అరెస్టులు తగవని బీఆర్ఎస్‌వీ కాకతీయ విశ్వవిద్యాలయం అధ్యక్షులు బైరపాక ప్రశాంత్ అన్నారు. ఆదివారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అంటూనే బీఆర్ఎస్వి విద్యార్థి నాయకులను సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా అరెస్టులు చేసి ఇబ్బందులకు గురిచేయడం తగదన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ క్యాలెండర్, గ్రూప్ -2, రెండుకు, గ్రూప్- 3 మూడు వేలకు ఉద్యోగాలు పెంచుతామన్న హామీ ఏమైందని అన్నారు. నిరుద్యోగ సమస్యలు తుంగలో తొక్కినందుకు ముఖ్యమంత్రిని సమాధానం చెప్పాలని అంటే అక్రమంగా అరెస్టు చేయడం సరికాదన్నారు. నిరుద్యోగ యువత తరపున పోరాటం చేస్తామని అన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలు ఫీజు దోపిడీకి పాల్పడుతున్నారని వాటిని అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలని అన్నారు. గ్రూప్ -1 లో 1:100 నిష్పత్తితో అభ్యర్థులను ఎంపిక చేయాలని, 25 వేలతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామన్న కాంగ్రెస్ పార్టీ నాయ కులు ఇప్పుడు ఎక్కడున్నారని ఎద్దేవా చేశారు. జాబ్ క్యాలెండర్ ఏమైందని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యేలు,మంత్రులు నిరుద్యోగుల పట్ల సానుకూల వైఖరిని ప్రదర్శించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ ఉపాధ్యక్షుడు కంజర్ల మనోజ్ కుమార్, అర్బన్, రూరల్ కోఆర్డినేటర్స్ లంక రాజ్ గోపాల్ ,గంద్రకోట రాకేష్ యాదవ్, పిల్లల నాగరాజ్, బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

'కార్పొరేట్‌కు ధీటుగా లిటిల్ స్టార్ హాస్పిటల్'

ఆస్పత్రి చైర్మెన్ డాక్టర్ శ్రవణ్ కుమార్, డాక్టర్ దివ్య





నవతెలంగాణ-పరకాల

కార్పొరేట్ స్థాయిలో జిల్లా వైద్య సేవలకు భిన్నంగా చిన్నపిల్లలకు 24 గంటలు అందుబాటులో ఉండేలా లిటిల్ స్టార్ హాస్పిటల్ దినదినాభివృద్ధి చెందుతోందని పరకాల పట్టణ పరిధి హుజురాబాద్ రోడ్ ఆర్టీసీ డిపో సమీపంలోని లిటిల్ స్టార్ పిల్లల ఆస్పత్రి చైర్మెన్ డాక్టర్ శ్రవణ్ కుమార్, డాక్టర్ దివ్య అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆదివారం వారు నవతెలంగాణతో మాట్లాడారు. కార్పొరేట్ స్థాయిలో ఆమోదయోగ్యంగా వైద్య సేవలను అందిస్తూ ఏకైక ఆస్పత్రిగా తమ ఆస్పత్రి పేరొందిందని అన్నారు. 24 గంటలు అందుబాటులో ఉండి చిన్న పిల్లలకు వైద్య సౌకర్యాన్ని అందిస్తూ నిరంతరం వైద్యులతో ఉత్తమ సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. ఆసుపత్రిలో సెంట్రల్ ఆక్సిజన్ సౌకర్యంతో పాటు పీఐసీయూ, ఏసీ, ఎన్ఐసియు సౌకర్యాలు అందుబాటులో తీసుకొచ్చామన్నారు. నెలలు తక్కువగా పుట్టిన శిశువులకు ఇంకు బెటర్ సౌకర్యంతోపాటు, ఫోటో థెరపి సేవలు ఉన్నాయని అన్నారు.ల్యాబ్, ఫార్మసీ సౌకర్యాలు ఉన్నాయని అన్నారు. అస్తమా,దగ్గు జ్వరం కలిగిన పిల్లలకు ప్రత్యేక వైద్య సౌకర్యాలను కల్పిస్తున్నామని తెలిపారు. పిల్లల కోసం నేబలైజర్ సదుపాయంతోపాటు అన్ని రకాల విష జ్వరాలకు ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నట్టు చెప్పారు. నిరంతరంగా ప్రజల అందుబాటులో ఉండి అతి తక్కువ ఫీజులో అందరికీ ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు.

సమాజ సేవలో గుర్తింపుతోపాటు ఉత్తమమైన వృత్తి వైద్య వృత్తి

డాక్టర్ టి శ్రీకాంత్



నవతెలంగాణ-పరకాల

సమాజ సేవలో అత్యుత్తమమైన గుర్తింపునిచ్చేది కేవలం ఒక వైద్య వృత్తి మాత్రమేనని డాక్టర్ టి శ్రీకాంత్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆదివారం ఆయన శుభాకాంక్షలు తెలిపారు. నేటి సమాజంలో ఎంతో పవిత్రతను ఆరోగ్య రక్షణకు ఉక్కు కవచంగా ఉండేది ఒక్క వైద్య వృత్తి అన్నారు. ఆ వృత్తిలో ఉండి సరైన సేవలందించినపుడే గుర్తింపు లభిస్తుందన్నారు. అందుకు ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండేలా పరకాల పట్టణంలోని బస్టాండ్ సమీపం హుజురాబాద్ రోడ్ శ్రీజ పాలి క్లినిక్, డయాగ్నొస్టిక్ సెంటర్ ద్వారా నిత్యం రోగులకు అందుబాటులో సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. అతి తక్కువ ఫీజులతో అన్ని రకాల టెస్టులు చేస్తున్నామన్నారు. వ్యాధి నియంత్రణ చర్యలకు ప్రత్యేక ప్రణాళికతో రూపొందించిన వైద్య సౌకర్యాలు ఉన్నాయని అన్నారు. కార్పొరేట్ స్థాయిలో పరకాల పట్టణంలోని అన్ని జనరల్ ఫిజీషియన్ల హాస్పటల్ దీటుగా సేవలందిస్తున్నామని అన్నారు. జ్వరం టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ, వైరల్ ఫీవర్లకు ప్రత్యేక టెస్టుల సౌకర్యం ఉందన్నారు. వైద్య సిబ్బందితో అనునిత్యం సేవే లక్ష్యంగా ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్న ఏకైక హాస్పిటల్ తమదేనని డాక్టర్ టి శ్రీకాంత్ అన్నారు.

మలబార్ షోరూంలో 'నువ' డైమండ్ కలెక్షన్

ఆవిష్కరించిన కరీనా కపూర్ ఖాన్



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

హనుమకొండ నక్కలగుట్ట లోని మలబార్ షోరూంలో మలబార్ 'నువ' డైమండ్ కలెక్షన్‌ను ఆదివారం మలబార్ మేనేజ్ మెంట్ టీమ్ సభ్యుల సమక్షంలో కరీనా కపూర్ ఖాన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. మలబార్ గ్రూప్ చైర్మెన్ ఎం.ఎ. అహమ్మద్ మాట్లాడుతూ 'నువ' సేకరణకు సంపూర్ణ ప్రతిబింబంలా నిలబడే కరీనా కపూర్ ఖాన్ ప్రారంభించినందుకు గౌరవంగా ఉందన్నారు. 1993లో స్థాపించబడిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రపంచ వ్యాప్తంగా అతి పెద్ద ఆభరణాల వ్యాపార సంస్థగా పేరుగాంచిందని అన్నారు. డెలాయిట్ గ్లోబల్ పవర్స్ ఆఫ్ లగ్జరీ గూడ్స్ ర్యాంకింగ్లో 19వ స్థానం సొంతం చేసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో స్టోర్ డైరెక్టర్ మహమ్మద్ అజ్మల్, మార్కెటింగ్ ఇంచార్జ్ వంశీ, వినియోగదారులు, స్టోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

కేసు నమోదు

నవతెలంగాణ-చెన్నారావుపేట

మహిళ అదృశ్యమైన సంఘటన చెన్నారావుపేట మండలంలోని జో జిపేట నారాయణ తండా గ్రామంలో చోటుచేసుకుంది. ఆదివారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జోగిపేట నారాయణ తండా గ్రామానికి చెందిన బానోతు శైలజ, సుధాకర్ దంపతులు. ఇద్దరి మధ్య గొడవలు రావడంతో శైలజ పిల్లలతో ఇంటి నుండి శనివారం వెళ్లి పోయింది. సాయంత్రం వరకు ఇంటికి రాకపోవడంతో బంధువులను విచారించినా ఫలితం లదు. దీంతో శైలజ తండ్రి గుగులోతు రంజ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్సై గూడ అరుణ్ కుమార్ తెలిపారు.

విద్యుత్ సమస్యలపై ప్రజావాణి

నవతెలంగాణ-దామెర

దామెర మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ 33/11 కేవీ వద్ద ప్రతి సోమవారం విద్యుత్ వినియోగ దారుల సమస్యలపై ఉదయం 10 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఫిర్యాదులు స్వీకరిస్తున్నట్టు ఏఈ గుర్రం రమేష్ ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని విద్యు త్ సమస్యలు ఉన్న వారు వినియో గించుకోవాలని తెలిపారు.

విద్యార్థులుంటేనే ఉపాధ్యాయుల్ని కేటాయిస్తామనడం సరికాదు

టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శ కడారి భోగేశ్వర్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

విద్యా ర్థులు ఉంటేనే పాఠశాలలకు ఉపాధ్యా యులను కేటాయిస్తామని అనడం సరికాదని, ఉపాధ్యాయులు లేకుండా విద్యార్థులు ఎలావస్తారని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శ కడారి భోగేశ్వర్ అన్నారు. హన్మకొండలో సంఘ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన అత్యావసర సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉన్న పాఠశాలను మూసివేసే విదంగా రాష్ట్ర విద్యాశాఖధికారులు వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం బదిలీల్లో ఆయా ఖాళీలు చూపిం చకుండా కనిపిం చకుండా రేషనలైజేషన్ చేస్తున్నారన్నారు. అన్ని ఖాళీలను చూపించి, బదిలీల అనంతరం మిగిలిన వాటిని ప్రత్యక్ష నియామకాల ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. బదిలీల వెబ్ ఆప్షన్ ప్రక్రియను మరొక్క రోజు పొడిగించాలఅన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి మనోజ్, ఉపాధ్యక్షులు జె స్వామి, కార్యదర్శి బుచ్చాచారి, ఈదుల విరస్వామి, జి లక్ష్మిపతి, పూర్ణచందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా దోపిడీపై ఉద్యమించాలి : ఏఐకేఎఫ్

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

విద్యా దోపిడీపై ఉద్యమించాలని ఏఐకేఎఫ్ జాతీయ కార్యదర్శి మోర్తాల చంద్రావు అన్నారు. ఆదివారం హన్మకొండ లష్కర్ బజార్‌లోని సంఘం కార్యాలయంలో రాష్ట్ర కమిటీ సూచనల మేరకు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు వంగూరు వెంకటేశ్వర్లు అధ్యక్షతన వహించగా ఆయన హాజరై మాట్లాడారు. విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ యజమాన్యాలు విద్యా వ్యాపారం చేస్తూ దోపిడీ చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేట్ విద్యా సంస్థలు గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాయన్నారు. దీనివల్ల ప్రభుత్వ పాఠశాలలు పూర్తిగా మూతపడే ప్రమాదం ఏర్పడిందని తెలిపారు. వరంగల్‌లో ప్రైవేటు ఆసుపత్రులను సీఎం ప్రారంభిస్తూ ప్రభుత్వ వైద్యంపై మాట్లాడడం శోచనీయంగా ఉందని మండిపడ్డారు. విద్యా దోపిడిపై విద్యార్థులు మేధావులు అన్ని వర్గాల వారు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మూతపడిన ప్రభుత్వ పాఠశాలలపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి మాదం తిరుపతి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వీసీలను నియమించాలని కోరారు. పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని కోరారు. గురుకులాల్లో సీట్ల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలోత్ రాజేష్ నాయక్ రంగస్వామి, సహాయ కార్యదర్శి చంద గణేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు సంజయ్, నాగేష్, వెంకట్, వీరబాబు, చంద్రకాంత్ రాకేష్, ఇతర జిల్లా నాయకులు మంగేష్ రాజేష్ వంశీ, తదితరులు పాల్గొన్నారు.



రైతులతో ప్రత్యేక మహాజన సభ

నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు రైతు సొసైటీ చైర్మన్, పీఏసీఎస్ చైర్మెన్ అధ్యక్షతన ఆదివారం స్థానిక సొసైటీ ఆవరణ లో రైతులతో కలిసి జిల్లా వ్యవసాయ అధికారులు ప్రత్యేక మహాజన సభ నిర్వహించారు. డీసీఓ నాగేశ్వరరావు హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు బంధు పై రైతుల తో చర్చ నిర్వహించి వారి అభిప్రాయాలు తిసుకోవాలని సూచించిందన్నారు. రైతులు రైతు బంధు అమలు పై అభిప్రాయాలు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా రైతులు వెల్దే అయోధ్య, మెరే రాజు, పులుసేరు పైడ మాట్లాడుతూ సన్న చిన్న కారు రైతులకు, కౌలు రైతులకు మాత్రమే రైతు బంధు ఇవ్వాలని కోరారు. అనంతరం సొసైటి చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ బడా భూస్వాములకు, జామాయిల్ జామ, మామిడి తోటలకు మొదలగు పంటలకు రైతు బంధు ఇవ్వొద్దని కోరారు. వరి, పత్తి ,మిరప, మొక్కజొన్న, పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని అన్నారు. రైతుల కు సబ్సిడీ పై వ్యవసాయ పనిముట్లను ఇవ్వాలని కోరారు. అనంతరం డిసీఓ నాగేశ్వర రావు మాట్లాడుతూ రాష్ట్రంలో సొసైటిల్లో కోటి 30లక్షల మంది సభ్యత్వం కలిగిన రైతులు ఉన్నారని, వారి అభిప్రాయాలను రాష్ట్ర ప్రభుత్వం పరిగణనలో తిసుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి వినయ్ భాస్కర్ రెడ్డి, సిఓ ఓం ప్రకాష్ రెడ్డి, ఏఇఓ సౌమ్య సొసైటి డైరెక్టర్లు రెవూరి జయపాల్ రెడ్డి, నత్తి సుధాకర్, దుగ్యాల శ్రీను, వీర్ల వెంకటరమణ, కంచ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల్ని పట్టించుకోని సీఎం

ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్



నవతెలంగాణ - శాయంపేట

రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోవడంలేదని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఆదివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 7, 8 నెలలు గడిచినప్పటికీ విద్యారంగ సమస్యలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొత్త ప్రభుత్వంలో ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రానికి విద్యశాఖ మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటని అన్నారు. గత ప్రభుత్వాల మాదిరిగానే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందన్నారు. ఇప్పటికైనా విద్యారంగ సమస్యల్ని పరిష్కరించాలన్నారు. లేదంటే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు మడికొండ ప్రశాంత్, బొజ్జ హేమంత్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఇస్మాయిల్, సిద్ధార్థ, గణేష్, భరత్, సమీర్, తదితరులు పాల్గొన్నారు.



రక్తదాన శిబిరం

నవతెలంగాణ - నయీమ్‌నగర్

ఇందిరానగర్ కాలనీ ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకమండలి సభ్యులు ఈవీ శ్రీనివాస్‌రావు, రెడ్ క్రాస్ జిల్లా పాలకవర్గ సభ్యులు బిల్లా రమణారెడ్డి హాజరై ప్రారంభించి రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఈవి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ రక్తదానంతో తలసేమియా బాధితులకు పునర్జన్మ ఇవ్వొచ్చన్నారు. ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు తమ రక్తాన్ని దానం చేసిన రక్తదాతలను అభినందించినారు. రక్త దాతలు తలసేమియా పిల్లల కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ మొహమ్మద్ తాహీర్ మసూద్‌ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, రక్తదాతలు, రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య అందించాలి

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలో వివిధ గ్రామాల్లో ప్రభుత్వ ప్రైమరీ పాఠశాల జెడ్పీఎస్ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజలు కూలీలుగా పని చేస్తూ వారి పిల్లలను పాఠశాలలో చేర్పిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తున్న తండ్రి దండ్రుల నమ్మకంను వమ్ము చేయొద్దన్నారు. ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలకు డుమ్మా కొడితే చూస్తూ కోరుకునేది లేదని అన్నారు. ఎంఈఓ పరిరక్షణ లేక గత సంవత్సరం సరైన విద్యా బోధన జరగలేదని అన్నారు. ఇప్పటికైనాఈ విద్యా సంవత్సరం పకడ్బందీగా నాణ్యమైన విద్య అందని స్కూళ్లలో ప్రత్యక్షంగా ఎమ్మార్పీఎస్ బృందం పర్యటించి సంబంధిత ఉపాధ్యాయులపై పర్యవేక్షణ లోపం ఉంటే ఉన్నత అధికారుల దష్టికి తీసుకెళ్తామన్నారు.

భూ ఆక్రమణలో ఒకరిపై కేసు

నవతెలంగాణ - శాయంపేట

సోదరుడి భూమిలోకి అక్రమంగా ప్రవేశించి భూమిని దున్నిన ఘటనలో ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం... మండలంలోని మాందారిపేట గ్రామానికి చెందిన లక్కర్సు. మొగిలి, లక్కర్సు. రమేష్ ఇద్దరు అన్నదమ్ములు. వీరికి ఒక్కొక్కరికి 1 ఎకరం 20 గుంటల భూమి కలదు. వారి తల్లిదండ్రుల వారసత్వంగా భూమి రాగా 30 సంవత్సరాల క్రితం ఆ భూములను పంచుకున్నారు. అన్న లక్కర్సు రమేష్ తన వాటాకు వచ్చిన భూమిని తన బిడ్డకు పెళ్లి సమయంలో కట్న కానుకల కింద భూమిని పట్టా చేయించి కబ్జాలో ఉన్నాడు. గత కొన్ని రోజుల నుండి తినిగి భూమిని పంచాలంటూ ఇబ్బందులకు గురి చేశాడు. రమేష్ ఈనెల 17న తన తమ్ముడైన మొగిలి భూమిలోకి అక్రమంగా ప్రవేశించి పత్తి విత్తనాలను ధ్వంసం చేశాడు. మొగిలి ఫిర్యాదు మేరకు రమేష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



నేటి నుండి తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

నేటి(సోమవారం) నుండి జిల్లాలోని అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రజలు ఆయా మండలానికి సంబంధించిన సమస్యను సంబంధిత తహసీల్దార్‌కు దరఖాస్తు రూపంలో అందజేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... భూ సమస్యలు పరిష్కారంలో ధరణిలో ఏ మాడ్యూల్ పై ప్రజలు దరఖాస్తు చేయాలనే అంశంపై తహసీల్దార్ కార్యాలయంలోని హెల్ప్ డెస్కుల్లోను, మీ సేవా కేంద్రాల్లోను ప్రజలకు తెలిసే విధంగా స్పష్టంగా తెలుగులో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానిక తక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. మండల స్థాయిలో దరఖాస్తు పరిష్కారం కానీ పక్షంలో మాత్రమే కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణికి రావాల ప్రజలకు సూచించారు. ప్రజలు సుదూర ప్రాంతాల నుండి జిల్లా కేంద్రానికి ప్రజావాణిలో దరఖాస్తులు ఇవ్వడానికి వస్తున్నారని, పరిపాలన ప్రజలకు చేరువ చేయాలనే సంకల్పంతో తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహించాలని ఆదేశించినట్లు తెలిపారు. మండలస్థాయిలో ప్రజావాణి నిర్వహించడం వల్ల ప్రజలకు దూరా భారంతో పాటు వ్యయ ప్రయాసలు తగ్గనున్నాయని పే ర్కొన్నారు. ఉదయం 10.30 గంటలకు అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లోను, కలెక్టరేట్‌లో ప్రజావాణి ప్రారంభం అవుతుందని అన్నారు. అధికారులు నిర్దేశించిన సమయంలోగా ప్రజావాణికి హాజరు కావాలని సూచించారు.



నేటి నుంచి కొత్తచట్టాలు అమలు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి


నేటి నుంచి భారత ప్రభుత్వ నూతన నేరన్యాయ చట్టాలు-2023 అమలులోకి రానున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి శ్రీ కిరణ్ ఖరే తెలిపారు. ఈ చట్టాల ద్వారా కేసుల దర్యాప్తులో వేగం, బాధితులకు సత్వర న్యాయం లభిస్తాయన్నారు. నూతన చట్టాలపై ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీస్ అధికారులకు, సిబ్బందికి నెల రోజుల పాటు శిక్షణ, అవగాహన ముగింపు కార్యక్రమానికి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే ముఖ్యఅతిథిగా హాజరై నూతన చట్టాల నిర్వహణతోపాటు, విచారణలో పాటించవలసిన నూతన విధానాలపై పోలిసు అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ... అమల్లోకి రానున్న కొత్త చట్టాలు మనదేశ అంతర్గత భద్రతలో నూతన శకాన్ని ప్రారంభించనున్నాయని తెలిపారు. ఈ నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు విధానాలు, విచారణ పద్ధతులలో మార్పు వస్తుందని, ప్రజలకి మరింత సమర్థవంతంగా సత్వర సేవలు అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. భారత్ స్వతంత్రదేశంగా మారిన తర్వాత కూడా వలస పాలన, నాటి న్యాయచట్టాల ప్రకారమే నేరన్యాయ వ్యవస్థ, శాంతి భద్రతల పరిరక్షణ వ్యవస్థ నిర్వహించడం జరుగుతోందని గుర్తు చేశారు. ఇన్నేళ్లలో భారత న్యాయవ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొందని, అవసరాన్ని బట్టి ప్రజాభద్రత కోసం ఎన్నో చట్టాల రూపకల్పన జరిగిందని పేర్కొన్నారు. ఇప్పుడు అమలులోకి రానున్న నూతన చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం మనదేశ శాంతిభద్రతల పరిరక్షణలో ఒక మైలురాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన చట్టాల కార్యక్రమ ఇన్‌చార్జి డీఎస్పీ నారాయణ నాయక్, భూపాలపల్లి డిఎస్పీ సంపత్‌రావు, రిజర్వు ఇన్స్పెక్టర్లు శ్రీకాంత్, రత్నం జిల్లా పరిధిలోని ఎస్సై లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



4 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-మహదేవపూర్

మండలం కేంద్రం గుండా అక్రమంగా ఆదివారం తలిస్తున్న నాలుగు క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని ఆదివారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై పవన్ కుమార్ తెలిపిన కథనం ప్రకారం.. భూపాలపల్లికి చెందిన పొన్న శ్రీనివాస్, పొన్న రాజేష్ ఇద్దరు ఓమ్ని వాహనంలో అక్రమంగా బియ్యాన్ని తలరిస్తున్నారు. పక్కా సమాచారం మేరకు మండల కేంద్రంలో తనిఖీలు నిర్వహించి పీడీఎస్ బియ్యంను స్వాధీనం చేసుకున్నారు. పోలీస్ స్టేషన్‌కు తరలించి నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పవన్ కుమార్ తెలిపారు.



కాళేశ్వరం ఆలయంను సందర్శన

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని కరీంనగర్ ఎలక్షన్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ అశ్విని కుమార్ పండే ఆదివారం దర్శించుకున్నారు. వారికి అర్చకులు స్వాగతం పలికి స్వామి ఆలయంలో అభిషేకం,అమ్మవారి ఆలయంలో దర్శనం అనంతరం స్వామివారి శేష వస్త్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్ పాల్గొన్నారు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో 1985-86 పదవతరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం తాడిచెర్ల పాత హైస్కూల్లో గెట్టు గెదర్ పార్టీ నిర్వహించారు. అలనాటి పాత జ్ఞాప కాలను నెమరు వేసుకున్నారు.39 సంవత్సరాల క్రితం విద్య బోధన, బుద్ధి మాటలు నేర్పిన గురువులను పిలుపించుకొని వారికి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అప్పటి గురువులు, పూర్వ విద్యార్థులు జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత మండల ఎంపిపి చింతలపల్లి మలహల్ రావుతోపాటు అప్పటి గురువులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలు ధ్యానం, యోగా అలవర్చుకోవాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ధ్యానం, యోగాను ప్రతి ఒక్కరు నిత్యజీవితంలో అలవర్చుకుంటే ఆరోగ్యవంతులుగా తయారవుతారని భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో పిరమిడ్ స్పిరిచువల్ మూమెంట్ భూపాలపల్లి శాఖ ఆధ్వర్యంలో మాంసాహారం వద్దు శాకాహారం ముద్దు అంటూ భూపాలపల్లి లోని సర్వత్మ పిరమిడ్ కేంద్రం నుండి జయశంకర్ విగ్రహం, అంబేద్కర్ చౌరస్తా నుండి పాత బస్టాప్ మీదుగా సింగరేణి ఫంక్షన్ హాల్ వరకు శాఖాహార ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. ధ్యానం చేసేందుకు గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పిరమిడ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేస్తానని అన్నారు. నేటి తరం యువకులు ఎక్కువగా మత్తు పదార్థాలకు బానిసల వుతున్నారని వారిని సన్మార్గంలో నడిపించేందుకు కృషి చేయాలన్నారు. ఆర్గనైజేషన్ ద్వారా అందర్నీ సన్మార్గంలోకి తీసుకు వచ్చేందుకు ధ్యానం చేయించేలా కృషి చేయాలని కోరారు. 24 ఏళ్లుగా మాంసాహారం మానేసి శాఖవాహారిగా మారినట్లు తెలిపారు. మాంసాహారం తినడం వల్ల వివిధ సమస్యలతో వైద్యం కోసం డబ్బులు వృథా ఖర్చు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు ధ్యానం అందించడంతో పాటు శాకాహార సమాజ నిర్మాణానికి చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. ఎంతోమంది గురువులు, మునులు, మహానుభావులు దేశానికి ఆధ్యాత్మికత అనే గొప్ప సంపదని ఇచ్చారని గుర్తుచేశారు. ధ్యానానికి మించిన సంపదలేదని, నిత్యం ధ్యానం మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఎవరు ఎన్ని మార్గాలు అనుసరించినా శ్వాస మీద ధ్యాసతోటే ఆరోగ్యం సిద్ధిస్తుందని అన్నారు. దేశంలో శాంతి స్థాపన కోసం ప్రతి ఒక్కరు సన్మార్గం వైపు నడవాలని పిరమిడ్ ట్రస్ట్ సభ్యులు దామోదర్ రెడ్డి కోరారు. ఈ సమావేశంలో మాస్టర్ ట్రైనర్స్ కిషన్ రెడ్డి, రహీం, రామకష్ట, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు భూపతి రెడ్డి, కా టా రం మండల ముఖ్య సలహాదారుడు ఎంఎల్ఎస్ మూర్తి, మండల శాఖ అధ్యక్షులు తాళ్ల తిరుపతిరెడ్డి, జాయింట్ సెక్రెటరీ దారం నగేష్ కుమార్ భూపాలపల్లి కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, జడ్పిటిసి సభ్యురాలు గుడాల అరుణ, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు బుర్ర కొమురయ్య, పి ప్పాల రాజేందర్‌లతో పాటు ధ్యాన, యోగ అభ్యాసకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆలోచన విధానం నేటి తరానికి ఆదర్శప్రాయం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-టేకుమట్ల



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానం నేటి తరానికి ఆదర్శప్రాయమని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఏకు మల్లేష్ జ్ఞాపకార్థం తన కుమారుడు డాక్టర్ ఏకు నవీన్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆదివారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాల్యం నుండి వివక్షను ఎదుర్కొంటూనే భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, సంస్కర్తగా విభిన్న రంగాలలో రాణించిన మహా నాయకుడు అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు నేటి యువతరం పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏవైఎస్ , ఎమ్మార్పీఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పొడిగింపా ?... ప్రత్యేక పాలనా...?

మూడు రోజుల్లో ముగియనున్న జెడ్పీ, మండల అధ్యక్షుల పదవీ కాలం

రుణమాఫీ పూర్తి చేశాకే... అంటూ ప్రచారం

ఇప్పటికే గ్రామాల్లో ప్రత్యేక పాలన

నవతెలంగాణ- మల్హర్‌రావు



జెడ్పీ, మండల అధ్యక్ష పదవీకాలం మరో మూడు రోజుల్లో ముగియనుంది. వాటికి ఇప్పట్లో ఎన్నికలు జరపడం సాధ్యం కాదు. ఎందుకంటే ముందుగా రిజర్వేషన్లు ఖరారు చేయాల్సి ఉంది. అయితే ఇప్పటికే సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో గ్రామాల్లో నాలుగు నెలలుగా ప్రత్యేక పాలన కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో జెడ్పీ, మండల అధ్యక్షుల పదవీ కాలాన్ని పొడగిస్తుందా ? లేక వాటి స్థానంలో ప్రత్యేక అధికారులను నియమిస్తుందా ? అనేది చర్చనీయంగా మారింది.

జయశంకర్-భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలంలో మొత్తం 15 గ్రామపంచాయతీలు ఉండగా, సర్పంచ్‌ల పదవీకాలం గత ఫిబ్రవరి 2న ముగిసింది. దీంతో గ్రామాల్లో ప్రత్యేక అధికారులను నియమించారు. అలాగే జులై 3న మండల పరిషత్ అధ్యక్షుల పదవీకాలం, జులై 4న జిల్లా పరిషత్ సభ్యుల పదవీకాలం ముగియనుంది. అయితే ప్రభుత్వం ఇప్పట్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే పరిస్థితి కనిపించడం లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏకకాలంలో రూ.2లక్షల రైతు రుణ మాఫీ చేస్తామని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఆగస్టు 15 నాటికి రుణాలు మాఫీ చేసి అక్టోబర్ లో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తారనే ప్రచారం సాగుతోంది. ఎన్నికలు నిర్వహించాలంటే ముందుగా రిజర్వేషన్లు ఖరారు చేసి ఎన్నికల సంఘానికి ప్రతిపాదనలు పంపాల్సి ఉంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2015లో పంచాయతీ ప్రాదేశిక రిజర్వేషన్లు పదేళ్ల వర్తించేలా అప్పట్లో చట్టం చేసింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం దానిని రద్దు చేసి కొత్తగా తమకు అనుకూలంగా రిజర్వేషన్లు రూపొందిస్తుందా.? లేక గత ప్రభుత్వం ఆనాడు చేసిన విధంగానే కొనసాగిస్తోందా.? అనేది వేచి చూడాల్సిందే.

కొనసాగిస్తారనే ఆశ...

మరో మూడు రోజుల్లో ముగియనున్న జెడ్పి, మండల అధ్యక్ష పదవీకాలాన్ని మరికొన్ని నెలలపాటు పొడగించే అవకాశం ఉందని పలువురు జెడ్పీటీసీలు, ఎంపీపీలు ఆశ పడుతున్నారు. కానీ గతంలో సర్పంచ్ ల పదవీకాలం ముగియగానే ప్రభుత్వం వెంటనే ప్రత్యేక అధికారులను నియమించింది. రికార్డులను స్వాధీనం చేసుకుంది.ఇప్పుడు వీరికి కూడా అదేవిధమైన అవకాశాలు ఇస్తుందా.? లేక మరికొన్ని నెలలపాటు పొగిస్తుందా.? అన్న ప్రశ్నలు ఉత్పన్నామవుతున్నాయి.వీరికి పదవీకాలం పొడిగిస్తే సర్పంచ్ లుగా పని చేసిన వారి నుంచి వ్యతిరేకత వచ్చే అవకాశాలు ఉన్నాయని పలువురు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

అసంపూర్తిగా చెరువు మరమ్మతు పనులు

నవతెలంగాణ-చిట్యాల

గతంలో కురిసిన భారీ వర్షాల కారణంగా అనేక చెరువులు తెగిపోయి పంట పొలాలు పండని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో భూపాలపల్లి జిల్లాలోని అనేక చెరువులు తెగిపోయాయి. అందులో మండల కేంద్రం శివారు వెంకట్రావుపల్లి (సి) గ్రామం సమీపంలో గల పెద్ద చెరువు పూర్తిగా తెగిపోయింది. తెగిన చెరువు కట్టను పూడ్చాలి మరమ్మతులు చేపడితేనే తమ పంట పొలాలు పండుతాయని స్థానిక రైతులు స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావుకు దష్టికి తీసుకెళ్లారు స్పందించిన ఆయన చిట్యాల మండల కేంద్రం శివారులోని వెంకట్రావుపల్లి సి గ్రామ సమీపంలో పెద్ద చెరువుకు మరమ్మత్తులు చేసి తెగిన చెరువు కట్టను పూడ్చాలని అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో అధికారులు ఈ పనిని కాంట్రాక్టర్కు అప్పచెప్పారు. కానీ పనులను పర్యవేక్షించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. కాంట్రాక్టర్ చెరువును మరమత్తు చేయడంలో అసంతప్తిగా పనులు చేపడుతూ ఉన్నాడని ప్రాంత రైతులు ఆరోపిస్తున్నారు. గ్రామం ప్రక్కనే చెరువు ఉండడం వల్ల మట్టిని దూర ప్రాంతాల నుండి తేకుండా చెరువునుండే జెసిబి ల సహాయంతో తోడడం వల్ల చెరువు లోతుగా మట్టి తోడడం వల్ల అధిక లోతు అవుతుందని రైతులు పేర్కొంటున్నారు. దీంతో రానున్న రోజుల్లో భారీ వర్షాల కారణంగా చెరువు నిండితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన ప్రజలు పంట పొలాల రైతులు ఆరోపిస్తున్నారు. ఇవేమీ లెక్క చేయకుండా కాంట్రాక్టర్ ఇష్ట రాజ్యాంగ సంపూర్ణంగా మరమ్మత్తులు చేపట్టకుండా తూతూ మంత్రంగా అసంపూర్తిగా పనులు పూర్తి వేస్తున్నాడని రైతులు



ఆరోపిస్తున్నారు. గ్రామం పక్కనే చెరువు ఉండడం వల్ల చెరువులో మట్టిని పెద్ద మొత్తంలో ఎక్కువ లోతు వరకు తీయడంతో పశువులు వెళితే అందులో మునిగి చనిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు, వృద్ధులు ు చెరువులోకి వెళితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. వెంటనే సంబంధిత జిల్లా అధికారులు స్పందించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మరమ్మతులు చేపట్టాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

నేడు ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం సమావేశం

నవతెలంగాణ-మహాదేవపూర్

జయశంకర్,భూపాలపల్లి జిల్లా, మహాదేవపూర్ మండల కేంద్రంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతుంది. దశాబ్దాల కాలంగా ప్రజా దళిత ఉద్యమాలకు కేంద్రంగా ఉన్న, మహాదేవపూర్ ప్రాంతం కొంతకాలంగా దళిత ఉద్యమాలలో, స్తబ్దత కొరబడింది. మహదేవపూర్ మండలంలోని గ్రామ గ్రామాన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పునర్నిర్మాణం చేయాలన్న సంకల్పంతో మహాదేవపూర్ మండల కమిటీ సమావేశం నేడు ఏర్పాటు చేసినట్లు అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు, లింగాల రామయ్య , మెరుగు లక్ష్మణ్ ప్రకటనలో తెలిపారు. తాజా మాజీ సర్పంచ్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ జర్నలిస్టు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పెద్దపల్లి,(గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ) బొంకూరి మధు, కేంద్ర కమిటీ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ కాంపల్లి సతీష్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,, తంగిరాల సందీప్ రాష్ట్ర కార్యదర్శులు మంతెన లింగయ్య, పాల రాజేశం , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఇరుగురాల కృష్ణయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు పొట్ట పోచయ్య, దళిత ఉద్యమాలలో కీలక పాత్రను పోషిస్తున్న అన్ని దళిత సంఘాల నాయకులను ఆహ్వానిస్తున్నామని, విజయవంతం చేయాలని వారు కోరారు.




సూరారంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని సూరారం గ్రామంలో ఆదివారం ఆర్ఎంపీ డాక్టర్ బీఆర్ చారి ఆధ్వర్యంలో ప్రముఖ న్యూరో వైద్యులు ప్రవీణ్ అంకిత ఆధ్వర్యంలో ఉచిత వైద్య వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 80 మందికి పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ తమ తండ్రి మచ్చయ్య సూరారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేశారని, గ్రామం మీద ఉన్న అభిమానంతో స్థానిక మిత్రబృందం డాక్టర్ చారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మడక తిరుమల ప్రతాపరెడ్డి, యువ నాయకులు మిత్రులు చిన్నోళ్ల రామిరెడ్డి, హెచ్ ఎం మొండయ్య, కారోబార్ రాజమౌళి బండం బాపు, ఆర్ఎంపీ డాక్టర్ లచ్చిరెడ్డి పాల్గొన్నారు.

వాహనాల తనిఖీలు



నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం అంతర్రాష్ట్ర బ్రిడ్జి వద్ద ఆదివారం సాయంత్రం ఎస్ఐ చక్రపాణి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సరియైన ధ్రువపత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించి అనుమానితులను ప్రశ్నించి వదిలిపెట్టారు. ఈ కార్యక్రమంలో సివిల్ సీఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
జనగామ
సోమవారం | జులై 01, 2024 | www.navatelangana.com

రైతు భరోసా పై అవగాహన సదస్సు

నవతెలంగాణ-బచ్చన్నపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా విషయంపై మండల కేంద్రంలోని రైతు వేదిక కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించ తలబట్టే కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల రైతులు, అలాగే ఆయా గ్రామాల పీఏసీఎస్ డైరెక్టర్లు పాల్గొని రైతు భరోసా పై తమ యొక్క విలువైన సందేహాలను, అలాగే సూచనలను తెలియపరచాలని పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ కోరారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో రైతుబంధులో ఇచ్చిన మాదిరిగా కాకుండా రాబోయే రోజుల్లో పంటను పండిస్తున్న రైతులకు మాత్రమే ఇవ్వాలా, లేక గతంలో మాదిరిగానే ఇవ్వాలా అనే అంశాలు ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం ఉందని అందుకని మండలంలోని ప్రతి ఒక్క రైతు ఈ సమావేశంలో పాల్గొని తమ యొక్క సూచనలు తెలియజేయాల్సిందిగా కోరుతున్నామన్నారు. మండలంలోని రైతులు, వివిధ వర్గాల ప్రజలు చెప్పే విషయాన్ని ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని తెలిపారు. ఈ సమావేశానికి డిసిఒ రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. వీరి వెంట పీఏసీఎస్ శాఖ అధిపతి సీఈవో కాషా, బాలస్వామి సిబ్బంది ఉన్నారు.

ప్రముఖ కవి లగిశెట్టి ప్రభాకర్‌కు సన్మానం

నవతెలంగాణ-జనగామ



సూర్యాపేటలో శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన136వ శతాధిక కవి సమ్మేళనంలో జనగామ ప్రముఖ కవి లగిశెట్టి ప్రభాకర్‌కు ఘన సన్మానం చేశారు. ప్రముఖ కవి, టీఆర్ఎస్ అధ్యక్షులు,కేంద్ర సాహిత్య అకాడమీ సలహ మండలి సభ్యులు డా.నాళేశ్వరం శంకరం, శ్రీ శ్రీ కళా వేదిక అంతర్జాతీయ కమిటీ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ సమక్షంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనగామ కవులు మాన్యపు భుజేందర్, రంగరాజు ప్రసాద్, జోగు సుదర్శన్, ముసురం రాజేంద్ర ప్రసాద్, అంకాల సోమయ్యలు పాల్గొని కవితా గానం చేశారు.

ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే శ్రీ హరిత ఆస్పత్రి లక్ష్యం

సకల సౌకర్యాలతో వైద్య సేవలు

వైద్యుడు డాక్టర్ గుగులోతు సంజయ్ నాయక్

నవతెలంగాణ-పాలకుర్తి



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సీజనల్ వ్యాధులను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని శ్రీ హరిత హాస్పిటల్ వైద్యులు, జనరల్, క్రిటికల్ కేర్ ఫిజీషియన్ డాక్టర్ గుగులోతు సంజయ్ నాయక్ తెలిపారు. ఆదివారం 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ వర్షాకాలకు సీజన్ ప్రారంభమైందని, వర్షాలతో సీజనల్ వ్యాధులు విజృంభిస్తాయని తెలిపారు. సీజనల్ వ్యాధులతో మలేరియా డెంగ్యూ, టైఫాయిడ్ డయేరియా (వాంతులు, విరోచనాలు) సంభవిస్తాయని తెలిపారు. సీజనల్ వ్యాధులను అరికట్టడంలో దోమల నివారణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సీజనల్ వ్యాధులతో పాటు దోమల నివారణ పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు. ఇంటి చుట్టూ, ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వలను తొలగించాలన్నారు. వృధాగా ఉన్న కుండలతో పాటు టైర్లు కొబ్బరి చిప్పలు ఇతర సామాగ్రి లలో ఉన్న నీటి నిలువలు లేకుండా చేయాలన్నారు. గుంతలను పూడ్చివేయాలని సూచించారు. ఇళ్లలో దోమల నివారణకు దోమతెరలు వాడాలని, పొగ పెట్టాలని సూచించారు. పరిశుభ్రమైన ఆహారంతో పాటు త్రాగునీటిని తీసుకోవాలన్నారు. గోరు వెచ్చటి నీరు తీసుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. దోమలతో పాటు ఈగలు లేకుండా చూడాలన్నారు. ఈగల వల్ల ఫుడ్ పాయిజన్ అవుతుందని దీంతో డయేరియా సంభవించి వాంతులు విరోచనాలు ఎక్కువగా సంభవిస్తాయన్నారు. వర్షాకాలం సీజన్‌లో రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చేలల్లో పొలం గట్లపై గడ్డి బాగా పెరగడంతో పాములు ఉంటాయని తెలిపారు. ఆరోగ్యాలను కాపాడుకునేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాము కాటు వేయగానే వెంటనే ఆసుపత్రికి తీసుకురావాలని, ఎలాంటి కట్టు కట్టరాదని, పాము కాటుకు గురైన వ్యక్తికి మనోధైర్యాన్ని అందించాలని సూచించారు. శ్రీ హరిత ఆసుపత్రిలో మెరుగైన వైద్య చికిత్సలు అందుతాయని తెలిపారు. పురుగుల మందు తాగిన వారికి, పాము కాటుకు గురైన వారికి మెరుగైన వైద్యం అందించి ప్రాణాలను కాపాడుతామని తెలిపారు. బిపి, షుగర్ వ్యాధులతో బాధపడే వారికి అధునాతన వైద్యం అందిస్తామన్నారు. గుండెపోటును కనుక్కోవడానికి ట్రాఫోనిన్ సౌకర్యం కలదని తెలిపారు. ఈసీజీ సౌకర్యం ఉందన్నారు. ఆరోగ్య పరిస్థితులు విషమంగా ఉన్న వారి ప్రాణాలను కాపాడేందుకు మెరుగైన వైద్యం అందించి హనుమకొండ, హైదరాబాదు ఆసుపత్రులకు తరలిస్తామని తెలిపారు.

ఆరోగ్యాలపై మహిళలు ప్రత్యేక దృష్టి పెట్టాలి

డాక్టర్ భూక్య హరిత నాయక్, గర్భిణీ, ప్రసూతి వైద్య నిపుణురాలు

ఆరోగ్యాల పట్ల మహిళలు ప్రత్యేక దృష్టి పెట్టాలని శ్రీ హరిత ఆసుపత్రి వైద్యురాలు, గర్భిణీ ప్రసూతి వైద్య నిపుణురాలు డాక్టర్ భూక్య హరిత నాయక్ తెలిపారు. ఆదివారం 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ మహిళలు పౌష్టికరమైన మంచి ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. కలుషితమైన ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా మహిళ వైద్యులను సంప్రదించాలని సూచించారు. నార్మల్ డెలివరీ లను ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. బిపి షుగర్లతో ఇబ్బందులు పడే గర్భిణి స్త్రీలకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తామన్నారు. అల్ట్రా సౌండ్, వెంటిలేషన్, ఎక్స్రే, ఈసీజీ సౌకర్యం కలదని, 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు.

సీజనల్ వ్యాధుల కట్టడికి అధికారులు అప్రమత్తంగా ఉండాలి

మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం

సీడీపీఓ గైర్హాజరుపై ఎంపీటీసీల ఆగ్రహం

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



సీజనల్ వ్యాధుల కట్టడికి వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రజా ప్రతినిధులు సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కందుల రేఖ అధ్యక్షతన ఏర్పాటైన మండల సర్వ సభ్య వేశానికి పలు శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. అన్ని శాఖలపై చర్చలు జరిపారు. తొలుత వైద్య ఆరోగ్య శాఖపై చర్చ జరిగింది. ఈ క్రమంలో వానాకాలం వచ్చిందని, సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలను అప్రమత్తం చేయాల్సిన బాధ్యత వైద్యాధికారులపై ఉందన్నారు. పరిశుభ్రత, పరిసరాల పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వైద్యులు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని కోరారు. మేజర్ గ్రామ పంచాయితీలో ఇటీవల జరిగిన ఈఓపై విచారణ ప్రజాప్రతినిధులకు సమాచారం లేకుండానే ఎలా జరుపుతారని ఎంపీటీసీలు గన్ను నర్సింహులు, మునిగెల రాజులు ఎంపీఓ సుధీర్ కుమార్‌ను ప్రశ్నించారు. వీధి దీపాలు పాడై వెలగడం లేదని, అస్సలే వానాకాలం, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలంటే జీపీ, ఇతర నిధుల వెచ్చించి చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీ రజాక్ అన్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ తరపు అధికారి మాట్లాడుతుండగా సీడీపీఓ ఎక్కడకెళ్ళింది. గడిచిన ఐదేండ్లలో ఏఒక్క మండల సమావేశానికి సరిగ్గా హాజరు కాలేదని, ఉన్నట్టా...లేనట్టాలని ఎంపీటీసీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో బెల్టు షాపులు విచ్చలవిడిగా పెరిగాయని, తద్వారా యువత ఎక్కువగా మద్యానికి బానిసై జీవితాలు నాశనం అవుతున్నాయని, గుడుంబాను నివారించాలని ఎక్సైజ్ శాఖపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు బాధ్యతా యుతంగా పనిచేయాలని కోరారు. మండల ప్రాదేశిక సభ్యుల పదవీ కాలం ఈనెల 4న ముగుస్తుండటంతో తోటి ప్రజా ప్రతినిధులు, అధికారుల సాయం మరువలేనిదని ఎంపీపీ కందుల రేఖ అన్నారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి, ఎంపీఓ సుధీర్ కుమార్, ఆయా శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ సామాజిక శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

నవతెలంగాణ-జనగామ

జూలై 3 4 వ తేదీలలో స్థానిక పూసల భవనంలో నిర్వహించు కేవీపీఎస్ జిల్లా స్థాయి సామాజిక శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి బొట్ల శేఖర్ కోరారు. కేవీపీఎస్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో సామాజిక శిక్షణా తరగతులకు సంబంధించిన ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు తుటి దేవదానం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బొట్ల శేఖర్ హాజరై మాట్లాడుతూ జూలై 3,4 తేదీలలో నిర్వహించు సామాజిక శిక్షణా తరగతులు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ శిక్షణా తరగతులకు సామాజిక సంఘాల నాయకులను, ప్రజా సంఘాల, కేవీపీఎస్ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత, నాయకులు గద్దం యాదగిరి, మహిళా నాయకురాలు ఎండి అతియా బేగం, మచ్చసంధ్యా ఎస్ఎఫ్ఐ నాయకురాలు సుమా తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యాన్ని సహించను

పనిచేసే నాయకుడికి పదవి విరమణ ఉండదు

స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్ ఘన్‌పూర్



మండలంలో జరిగే అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యాన్ని ఏమాత్రం సహించనని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రఘునాథపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మేకల వరలక్ష్మీ అధ్యక్షతన ఆదివారం జరిగిన మండల సర్వ సభ్య సమావేశానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పలు శాఖల అధికారులు నివేదికలను అందించారు. గ్రామ, గ్రామాన దేవాదులతో సాగునీరు అందించే బాధ్యత తనదని, నియోజకవర్గ ప్రజలకు విద్య, వైద్యం అందించడమే తన లక్ష్యమన్నారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో సంబంధిత శాఖ అధికారులు చురుకుగా పనిచేయాలని సూచించారు. ఎలాంటి అలసత్వం వహించినా అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రానున్న రోజుల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని, సమస్యల పరిష్కారానికి పకడ్బందీ చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నారు. పనిచేసే ఏ రాజకీయ నాయకుడికైనా పదవి విరమణ ఉండదని, పదవిలో ఉండి చేసిన ప్రజా ఆమోదయోగ్యమైన పనితనాన్ని, అభివృద్ధి పనుల్ని దృష్టిలో పెట్టుకొని మంచితనం, నిజాయితీని ప్రజలే గుర్తించి, మరలా ప్రజా ప్రతినిధిగా అవకాశమిస్తారన్నారు. పదవీ కాలం ముగిసిందని ఎవరు నిరుత్సాహ పడకూడదని, అవకాశమొస్తే మరలా గెలుస్తారన్నారు. జాతీయ రహదారిపై జరిగే, రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపడతానన్నారు. కష్టాల్లో ఉన్న పేదవారికి అండగా ఉండి, పూర్తి సహకారాన్ని అందిస్తానని, ప్రజలకు ఏ అవసరం వచ్చినా తాను అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు బొల్లం అజయ్ (మణికంఠ), ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు అల్లిబిల్లి క్రిష్ణ, పెర్నె ఉషా,రవి, డా. సోమనాథం, కవిత, రమ్యరాజు, జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, సీనియర్ నాయకులు మేకల నరేందర్, గాదె రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవి, జీడికంటి రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ పద్ధతిలో హైబ్రీడ్ పంట మొక్కల పెంపకం



రైతు ఖైరిక ఆంజనేయులు ప్రయోగాత్మకంగా నర్సరీ పెంపకం

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

రైతులు గత 20 -25 సంవత్సరాల నుండి వస్తున్న పంటలనే పండిస్తూ వస్తున్నారు. వాణిజ్య పంటలైన ఆముదము నువ్వులు, వేరుశనగ, శనగ తరచుగా మిర్చి పంట వేసేవారు. 2000 సంవత్సరం తర్వాత కాలంలో బీటీ పత్తి వాణిజ్య పంట కొత్తగా సాగులోకి వచ్చినది. గత కొన్ని సంవత్సరాలుగా వరుసగా ఒకే పంట సాగు చేయడం వల్ల దిగుబడి తగ్గుతూ వస్తున్నదని రైతులు చెబుతున్నారు. ఇటువంటి సందర్భంలో పాలకుర్తి మండలంలోని శాతాపురం గ్రామానికి సమీపంలో రామచంద్రాపురం గ్రామానికి చెందిన యువ రైతు ఖైరికే అంజనేయులు గత పది సంవత్సరాలుగా మిర్చి సాగుచేస్తూ వస్తున్నానని తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా నర్సరీలో పెంచిన హైబ్రీడ్ మిర్చి మొక్కలు తెచ్చి నాటడం వల్ల గతంలో 20 నుంచి 25 కింటాళ్లు వచ్చేది. గత మూడు సంవత్సరాలుగా నర్సరీలో పెంచిన హైబ్రిడ్ మిర్చిసాగు చేసినపుడు దిగుబడి 40 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని తెలిపారు. నర్సరీలో పెంచిన హైబ్రీడ్ మిర్చి నారుతో దిగుబడి ఎక్కువ రావడం వల్ల స్థానికంగా ఈ ప్రాంతంలో రైతులందరికీ అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో తాను స్వయంగా నర్సరీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఒక మిర్చినారు మొక్కలే పెంచుతున్నాం. రానున్న రోజుల్లో టమాట, వంకాయ, బొప్పాయి, క్యాలీఫ్లవర్, బంతి నారు వంటి మొక్కలు పెంచుతామన్నారు.

హైబ్రీడ్ మిర్చి నారుతో అధిక దిగుబడి..

ఖైరిక ఆంజనేయులు రైతు, రామచంద్రపురం

గత పది సంవత్సరాలుగా మిర్చి పంటను సాగు చేస్తూ వస్తున్నాను. సాధారణంగా మార్కెట్‌లో దొరుకుతున్న మిర్చి విత్తనాలతో పంటను సాలు తోట పద్ధతిలో, నారు పోసి మొక్కలు నాటే పద్ధతిలో సాగు చేసినప్పుడు ఎకరానికి 20 నుంచి 25 కింటాళ్ళ దిగుబడి వచ్చేది.గత మూడు సంవత్సరాలుగా నర్సరీలో పెంచిన హైబ్రిడ్ మిర్చి నారు తెచ్చి నాటడం వల్ల 40 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తున్నది. ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు జిల్లా రొట్టచింతల గ్రామంలో ఇట్టి నర్సరీ పరిశీలించి వచ్చాను. సుదూర ప్రాంతాలకు వెళ్లి మిర్చినారు తేవడం కంటే స్థానికంగా రైతులందరికీ ఉపయోగపడే విధంగా నర్సరీ ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో హైబ్రీడ్ మిర్చి నారు పెంచుతున్నాను.

రాజకీయాలకు చికిత్స అవసరం

నేటి రాజకీయాలపై వినూత్న వివరణ

డాక్టర్స్‌డే స్పెషల్ సందర్భంగా

'నవతెలంగాణ'తో డాక్టర్ లక్ష్మీనారాయణనాయక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్




నేడు దేశంలో అమల్లో ఉన్న రాజకీయ పరిస్థితులకు వైద్యం చేయాల్సిన అవసరం ఎంతో ఉందని, రాజకీయాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, భారత రాజ్యాంగాన్ని ప్రతి ఇంటిలో తప్పనిసరిగా కలిగి ఉండాలని, పాఠశాలల్లో విద్యార్థులకు రాజ్యాంగాన్ని బోధించడం ఖచ్చితంగా అమలు చేయాలని పీసీసీ సభ్యులు, రాజకీయ విశ్లేషకులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ అన్నారు. నేటి రాజకీయ పరిస్థితుల పట్ల ఆయన తనదైన శైలిలో వినూత్నంగా వివరించారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయాలకు చికిత్స అవసరమే. అందించాల్సిందే. కాని అంతకంటే ముందు నేడు ఉన్న రాజకీయ పరిస్థితుల మూలాల గురించి లోతుగా ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మేధావి బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రపంచంలోనే ఉన్నతమైన రాజ్యాంగాన్ని మనకు అందించారని, ప్రతి భారత పౌరుడు ఆ రాజ్యాంగాన్ని ఖచ్చితంగా చదవాలని కోరారు. చికిత్స అందించినప్పుడే భవిష్యత్తు తరాలపై రాజకీయ దుష్పరిణామాలు ఏర్పడకుండా జాగ్రత్త పడొచ్చని చెప్పారు.నేటి రాజకీయాలు కులతత్వాన్ని, మతతత్వాన్ని ఆసరాగా చేసుకుని మనుగడ సాగిస్తున్నాయని, ప్రాంతీయ తత్వాన్ని రెచ్చగొడుతున్నాయని, వారసత్వ రాజకీయాలు, వంశపారంపర్య రాచరిక పాలన తదితర మూలాల ఆనవాళ్లు నేటికీ మన రాజకీయాల్లో పస్పుటంగా కనిపిస్తున్నాయన్నారు. డబ్బు, మద్యం ప్రభావం ప్రజాస్వామ్య మనుగడను ప్రశ్నార్థకంగా చేస్తున్నాయన్నారు. ఉన్నత వర్గాల వారు రాజకీయాలను తమ సొంత ఆస్తుల లాగా భావిస్తున్నారని అభిప్రాయపడ్డారు. సామాన్యులకు రాజకీయాల పట్ల అవగాహన కలిగించుకునే అవకాశాలను కొల్లగొడుతున్నారని ఆరోపించారు. ప్రతి ఉద్యోగానికి ఒక అర్హతను ప్రతిపాదించిన మన దేశంలో రాజకీయాలకు ఎందుకు అర్హతలు ప్రతిపాదించలేదు. అంతు పట్టడం లేదన్నారు. రిజర్వేషన్లు ఇస్తున్నామనే భ్రమలో కొన్ని వర్గాలు ప్రజలను ఉంచుతున్నారని, సంపదపై ప్రజలందరికీ సమాన హక్కులు ఉంటాయని గుర్తు చేశారు.ఈ రాజకీయ దుష్పరిణామాలను సమాజం నుంచి తొలగించాల్సిన అవసరం ఉందని, అందుకోసం ప్రతి భారత పౌరుడు రాజ్యాంగాన్ని ఖచ్చితంగా పఠించాలని, అవగాహన కలిగి ఉండాలని, ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య వరకు తరగతి గదుల్లో రాజ్యాంగాన్ని ఖచ్చితంగా బోధించాలని అభిప్రాయపడ్డారు. ప్రజలకు హక్కులతో పాటు బాధ్యతలు కూడా తెలిసి ఉండాలన్నారు. విద్యా, ఉపాధి, వ్యాపార రంగంలో, రాజకీయరంగంలో, ఆస్తి పంపకాల్లో తారతమ్య బేధాలు ఉండొద్దన్నారు. రిజర్వేషన్లు కల్పిస్తున్నామని ఎస్టి, ఎస్సీ, బీసీలను పాలకులు భ్రమలో ఉంచుతున్నారని, దామాషా ప్రకారం అవకాశాలు ఉండాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలకు ఏ విధంగా విద్యార్హతలు ప్రతిపాదించారో రాజకీయ పదవులకు కూడా స్థాయిని బట్టి విద్యార్హతలను నిర్ణయించినప్పుడే ఉత్తమమైన పరిపాలన ప్రజలకు అందుతుందని చెప్పారు. డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ కు మొదటి నుండి రాజకీయాల పట్ల ఆసక్తి ఉంది. 2006 స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆయన సతీమణి లకావత్ ధన్వంతి ఉమ్మడి వరంగల్ జిల్లా పరిషత్ చైర్పర్సన్ గా పని చేశారు. ప్రస్తుతం డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ పిసిసి సభ్యులుగా, జనగామలో వైద్యులుగా కొనసాగుతున్నారు. మహబూబాబాద్ లోక్ సభ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించారు.

పోషకాహార లోపమే రక్తహీనతకు కారణం

గర్భిణీ మహిళలు సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలి

ఓం సార్ ఆసుపత్రి స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ ఆవిరినేని అపర్ణ

నవతెలంగాణ-పాలకుర్తి



పోషకాహార లోపం వల్లనే మహిళలకు రక్తహీనత కు దారి తీస్తుందని ఓం సార్ ఆస్పత్రి స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ ఆవిరినేని అపర్ణ తెలి పారు. ఆదివారం 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ రక్తహీనతను అధిగ మించేందుకు ప్రతి మహిళ పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. రక్తహీనత గర్భిణీ స్త్రీలకు ప్రమాదకరంగా ఉంటుందన్నారు. డెలివరీ సమయాల్లో తల్లికి, బిడ్డకు ప్రమాదం తప్పదని అన్నారు. గర్భిణీ మహిళలు సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకున్నప్పుడే రోగాలను నిర్ధారించవచ్చని తెలిపారు. రక్తహీనత వల్ల బిపి ప్రారంభమవుతుందని, గుండెపై భారం పడుతుందని తెలిపారు. రక్తహీనత ఉన్న మహిళలకు డెలివరీ సమయంలో అధికంగా బ్లీడింగ్ అవుతుందని వివరించారు. ఐరన్ మాత్రలతో పాటు బి-12 మాత్రలు తీసుకోవాలని సూచించారు. రక్తహీనత ఉన్న మహిళలకు పోషకాహారం లోపంతో పుట్టే బిడ్డలు ఎర్ర రక్త కణాలు ఉత్పత్తి కాకపోవడంతో ఇబ్బందులు పడతారని దీంతో తల సేమియా లాంటి వ్యాధులకు దారితీస్తాయని అన్నారు. రక్తహీనత వల్ల గర్భిణీ స్త్రీలకు ఉమ్మనీరు తగ్గిపోతుందని, బిడ్డ బరువు కూడా తగ్గుతుందని తెలిపారు. బిపి, షుగర్, థైరాయిడ్ లాంటి సమస్యలు ఉన్న గర్భిణీలకు ఓం సార్ ఆసుపత్రిలో పరీక్షలు నిర్వహిస్తామని, నార్మల్ డెలివరీ లు చేస్తామని తెలిపారు. ట్యూబెక్టమీ, హిస్టరెక్టమి ఆపరేషన్లు లాప్రోస్కోపీ ద్వారా చేస్తామని తెలిపారు. ఆసుపత్రిలో ఈసీజీ స్కానింగ్ సౌకర్యం అందుబాటులో ఉందని తెలిపారు. గర్భిణీ మహిళలు తమ ఆరోగ్యాలను కాపాడుకునేందుకు, పండంటి బిడ్డకు జన్మనిచ్చేందుకు పౌష్టికరమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధుల భారి నుండి ఆరోగ్యాలను కాపాడుకోవాలన్నారు.

ఉప ముఖ్యమంత్రిని కలిసిన వాసవి ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్

నవతెలంగాణ-బచ్చన్నపేట



ప్రస్తుత పోటీ ప్రపంచంలో మధ్యతరహా పరిశ్రమలు నెలకొల్పడంతోనే యువతీయువకులకు అనేక ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగుతాయని వాస్విక్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మెన్ నిడిగొండ నరేష్ కుమార్ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి విన్నవించారు. ఈ సందర్భంగా పలు రాష్ట్రాల పారిశ్రామిక వేత్తలతో ములకత్ కూడా జరగడంతో దేశ అభివృద్ధిలో చిన్న మధ్యతరహా పరిశ్రమలతోనే సాధ్యమని ఆయన ప్రత్యేకంగా ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతో చర్చలు సాగించారు. అనంతరం శాలువాతో సన్మానించారు. అలాగే వివిధ రాష్ట్రాల పారిశ్రామిక వేత్తలందరిని పరిచయం చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో నెలకొల్పవలసిన పరిశ్రమల గురుంచి,చిన్న మధ్యతరహా పరిశ్రమలకి అందించవలసిన తోడ్పాటు గూర్చి చర్చిస్తూ వీటి ద్వారా యువతకి ఉపాధి ఉద్యోగకావశాల కల్పనకు పలు సూచనలు అందిస్తూ రాష్ట్రంలోని పలు అభివృద్ధి అంశాలపై కూలంకుషంగా చర్చించారు.అదేవిధంగా వాస్విక్ ఫౌండేషన్ ద్వారా చేపడుతున్న పలు సామాజిక సేవ అంశాలను ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు వివరించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి అభినందించారు.

బాధితుడికి ఎల్ఓసీ అందజేత

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలం లోని నెలపోగుల గ్రామానికి చెందిన కట్ల శ్రీను అనారోగ్యానికి గురి కావడంతో వారికి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముందస్తుగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.2.50 లక్ష ల ఎల్ఓసి చెక్కును వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్, శాసనసభ్యులు కడియం శ్రీహరి ఆదివారం బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబసభ్యులు ఎంపీ, డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరిలకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈకార్యక్రమంలో నెలపొగుల మాజీ సర్పంచ్ దూసరి గణపతి తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో.. అరుదైన జైన పద్మావతి శిల్పాలు

వతెలంగాణ-పాలకుర్తి



మనకు కనిపించే నాగ దేవతల విగ్రహాలన్ని ఒకటి కాదని , అందులో జైన యక్షిణి పద్మావతీ దేవి శిల్పాలు ఉంటాయని చరిత్ర పరిశోధకుడు రత్నాకర్ రెడ్డి తెలిపారు. జనగామ జిల్లా పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలో రెండు అరుదైన రాష్ట్ర కూటుల కాలం నాటి జైన యక్షిణి శిల్పాలను గుర్తించామని పరిశోధకుడు రత్నాకర్ రెడ్డి ఆదివారం తెలిపారు. శిల్పాల్లో ఒకటి గ్రామంలో పోచమ్మ గుడి చెట్టు కింద కోమటోళ్ల బొమ్మల అని స్థానికులు పిలిచే శిల్పాలలో ఉందని శిల్పకళ ఉట్టిపడుతుందని తెలిపారు.. నడుము నుండి పైభాగం వరకు మానవ స్త్రీ రూపం, దిగువ భాగం మెలితిరిగిన పాము తోకతో ఉందని, అభరణాలు మందంగా ఉన్నాయని. పద్మం మద్య నుండి పుట్టినట్టుగా నడుము భాగంలో పద్మం ఉందని వివరించారు. ముఖ భాగం, చేతులు ధ్వంసమయ్యాయన్నారు. ఇక్కడే చేతిలో ఇమిడే చిన్న పరిమాణంలో ఆసీనుడై ధ్యాన ముద్రలో ఉన్న తీర్థంకర శిల్పం ఉందని వివరించారు. మరో శిల్పం పాటి గడ్డ మీద గుర్తించామని. నల్లని పొడవైన గ్రానైట్ శిలపై నర నాగ దేవతా రూపంలో ఉందని. తలపై 9 పడగల సర్పం గొడుగు పట్టిందని. రెండు చేతుల్లో రెండు తామర మొగ్గలు ఉన్నాయన్నారు. పద్మావతి అనేది సంస్కృత పేరని, దీని అర్థం కమలం నుండి ఉద్భవించిందని. ఈమె ఒక యక్షిణి, అపురూపమైన సౌందర్యం ఆమె సొంతమన్నారు. 23వతీర్థంకరుడైన పార్శ్వ నాథుని శాసన దేవత అని తెలిపారు. గ్రామములో గతంలో శిధిల జైన దేవాలయం ఉండేదని , అందులోని జైన దేవతల విగ్రహాలను చెట్టుకు ఒరిగించి పెట్టారని తెలిపారు.ఈరెండు శిల్పాలు తెలంగాణ చరిత్రలో ఎంతో ప్రత్యేకమైనవని గ్రామస్తులు వీటిని సంరక్షించు కోవాలని కోరారు.

అ'పూర్వ' విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2013-14 విద్యా సంవత్సరానికి గాను 10వ తరగతి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. పాఠశాల నాటి విద్యార్థులు 10ఏళ్ల గడిచిన తర్వాత ఒకే వేదికపై కలుసుకున్నారు. చదువుకున్న పాఠశాలను సందర్శించి నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అప్పటి గురువులు రవీందర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి,జ్యోతి, భాగ్యవతి, సుచరిత, కిషన్‌రెడ్డి, సుగుణాకర్ రెడ్డి, కళ్యాణి, దిలీప్ ను ఘనంగా సత్కరించారు. పూర్వ విద్యార్థులు కర్ణాకర్, రాకేష్, సాంబరాజు, ప్రవీణ్, నవీన్, యాదగిరి, రాజేష్, తిరుపతి, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

నవతెలంగాణ-లింగాలగణపురం



ఇటీవల పదోన్నతి పొందిన లింగాలఘనపురం మండలం నెల్లుట్ల గ్రామ సమీపంలోని గణేష్ టౌన్‌షిప్‌లో నివాసం ఉంటున్న ఉపాధ్యాయులను కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. పీజీ హెచ్ ఎంగా యు.శ్రీహరి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా కె.సునందతో పాటు పలువురు ఉపాధ్యాయులు స్కూల్ అసిస్టెంట్లుగా, మరో ఏడు గురు పదోన్నతి పొందారు. ఈ విషయమే ఆదివారం గణేష్ స్కాలర్షిప్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కమిటీ అభివృద్ధి అధ్యక్షులు జే.సుధీర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు కొర్రెముల మోహన్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో పదోన్నతి పొందిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ కార్యదర్శి తిరుపతి రెడ్డితో పాటు పలువురు కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి నాయకుల పరామర్శ

నవతెలంగాణ- లింగాలఘనపురం

మండలం లోని నెల్లుట్ల గ్రామంలో నల్ల యాదయ్య మృతిచెందారు. నెలుట్ల గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం పూలమాలతో వేసి శ్రద్ధాంజలి తెలిపారు. ఈసందర్భంగా యాదయ్య కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి పరామర్శించారు. ఈకార్యక్రమంలో లింగాల గణపురం ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొయ్యడ రామలింగంగౌడ్, దామెర నాగరాజు, కొత్తకొండ గోవర్ధన్, కిష్టయ్య, మాజీ వార్డు సభ్యులు ఎలగందుల భాస్కర్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బొజ్జం లక్ష్మణ్, ఎస్సీ సెల్ గ్రామశాఖ అధ్యక్షులు ఎడ్ల ఉమేష్, గంపల ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

మహబూబాబాద్

13

సోమవారం | జులై 01, 2024 | www.navatelangana.com

కరువు భత్యం ప్రకటించాలి

నవతెలంగాణ-బయ్యారం



నాలుగు విడతల కరువు భత్యం వెంటనే ప్రకటించాలని విశ్రాంతి ఉద్యోగుల సంఘం జిల్లా జాయింట్ సెక్రటరీ వై. హన్మంత ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో విశ్రాంతి ఉద్యోగుల సంఘం యూనిట్ సమావేశం జి. రాంప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ..పిఆర్సి మంజూరు చేయాలని, మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లులు మంజూరు చేయాలని, కార్పొరేట్ హాస్పిటల్స్ వైద్యం అందించాలని, కమ్యూటేషన్ 15నుండి 12ఏండ్లకు తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు టి. వెంకటరెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఆర్.వి ప్రసాద్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సత్తిరెడ్డి, శ్రీనివాసరావు, కన్నయ్య రమాదేవి పాల్గొన్నారు.

గోర్ బంజార జాతీయ ఆత్మీయ సమ్మేళం

నవతెలంగాణ-గార్ల



బంజార ల సంస్కృతి,సాంప్రదాయాలను కాపాడుతూ భవిష్యత్తు తరాలకు గిరిజనుల సంస్కృతి అందించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ అశోక్ అన్నారు. మండలంలోని చిన్న కిష్టాపురం గ్రామంలో ఆదివారం బి.అర్జున్ నాయక్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.బంజారల హక్కుల పరిరక్షణకు నేడు హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో జరిగే గోర్ బంజార జాతీయ ఆత్మీయ సమ్మేళనం లో బంజారలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో నాయకులు గంగావత్ కష్ణ,వెంకటేష్,పవన్ కుమార్,ఉదయ్ కిరణ్,రమేష్, మహేష్ తదితరులు ఉన్నారు.



బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని నైనాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నంగునూరి నాగన్న రోడ్డు ప్రమాదంలో మతి చెందగా అతని పార్థవ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించినట్లు మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు జంగారెడ్డి భరత్ చందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం మతిచెందర కుటుంబాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం నింపే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాను కాంగ్రెస్ పార్టీ అభివద్ధి కోసం ఎంతగానో కషి చేశారని అన్నారు. ఈ ప్రాంత అభివద్ధి కూడా తాను ఎన్నో సేవలు చేశారని కొనియాడారు ఇలాంటి గొప్ప వ్యక్తి మతి చెందడం బాధాకరమైన తెలిపారు. మతి చెందిన కుటుంబాన్ని అన్ని రంగాలుగా ఆదుకునేందుకు తమ వంతు కషి చేస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, జిల్లా మండల గ్రామ నాయకులు పాల్గొన్నార్ను



అంతర్జాతీయ అవార్డు అందుకున్న రాజేష్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-నెల్లికుదురు

2005-2006వ పూర్వ విద్యార్థి మండల కేంద్రానికి చెందిన పాము రాజేష్ కు జాతీయ అంతర్జాతీయ అవార్డు అందుకున్న రాజేష్ శాలువా తో ఘనంగా సత్కరించినట్లు ఉపాధ్యాయులు ఏం రవి నారాయణ యాకోబ్ రెడ్డి పార్వతి రాజిరెడ్డి రమేష్ శ్రీనివాస్ తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం అభినందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నిరుపేద కుటుంబంలో పుట్టి కష్టపడి చదివి ఉన్నంత స్థాయికి ఎదగడం మాకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు మా శిష్యుడు పాము రాజేష్ నేషనల్ ఆర్టిస్ట్‌గా అభివృద్ధి చెందినందుకు మా గర్విస్తున్నామని అన్నారు. కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగడం వల్ల సంతోష వ్యక్తం తెలియపరుస్తూ అతనికి శాలువతో ఉపాధ్యాయ బందం ఘనంగా సన్మానించిన తెలిపారు. ఇప్పటికీ అతనికి ఉపయోగ అవార్డులు వచ్చాయని దీనిపట్ల తోటి స్నేహితులు హర్ష వ్యక్తం తెలిపినట్లు చెప్పారు.



వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి

యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరబాబు

నవతెలంగాణ-చిన్నగూడూరు

పిల్లలపై నిర్లక్ష్యం వహిస్తున్న వార్డెన్ రవికుమార్‌ని తక్షణమే సస్పెండ్ చేయాలని యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరబాబు డిమాండ్ చేశారు. ఆదివారం చిన్నగూడూరు మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గహంలో యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ మానుకోట జిల్లా కార్యదర్శి వీరబాబు మాట్లాడుతూ గత రాత్రి వర్షాలకు అనేక పాములు హాస్టల్ కు వచ్చినప్పటికీ కనీసం వార్డెన్ హాస్టల్‌కు రాలేదని, పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు ఫోన్ చేసినప్పటికీ కూడా వార్డెన్ స్పందించకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వార్డెన్‌పై తక్షణమే చర్యలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.ఈ వార్డెన్ సార్ మాకు వద్దు, వారి పిల్లలను ఇలానే వదిలేస్తార అని పిల్లలు చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చిన్న గూడూరు మండల అధ్యక్షులు కార్తీక్, విద్యార్థులు పాల్గొన్నారు.



స్నేహితురాలి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన జున్నూరు కుమారస్వామి ఇటీవల అనారోగ్యంతో మతి చెందగా వారి కుటుంబ సభ్యులకు ఆదివారం 2010- 11 సంవత్సరం 10వ తరగతి మిత్ర బందం ఆర్థిక సాయం అందజేశారు జున్నూరు కుమారస్వామి కూతురు జున్నూరు యమునా కుటుంబ సభ్యులకు అందజేశారు. కుమారస్వామి చిత్రం పటానికి పూల మాల వేసి నివళులర్పించారు. మిత్రులందరి సహకారంతో వారి కుటుంబానికి రూ.12500 లను ఆర్థిక సహాయం అందించడం జరిగింది. కార్యక్రమంలో కర్ణాకర్, చంద్రశేఖర్, ప్రకాష్, భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

జై కిసాన్ రైతు సంఘం అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



మండలం కేంద్రంలోని రెడ్డి సంగం ఫంక్షన్ హాల్‌లో జై కిసాన్ రైతు పరపతి సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జై కిసాన్ సంఘం అధ్యక్షుడిగా సంకెపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా భూలోక రెడ్డి ,ప్రధాన కార్యదర్శిగా గండి శ్రీనివాస్‌గౌడ్, కోశాధికారిగా కొమ్మల జయేందర్‌రెడ్డి, వంగాల కొమ్మల్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా ముదిరెడ్డి అశోక్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ఆకుల సుధాకర్, నాగన్న, ప్రభాకర్ రెడ్డి, కాంతాల వెంకటరెడ్డి వంటల ప్రభాకర్ సట్ల శ్రీనివాస్ కర్ర రామ్ రెడ్డి వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌జీటీ ఖాళీలన్నీ బదిలీలకు చూపించాలి

ఆప్షన్స్ గడువు పొడిగించాలి
సీనియారిటీ జాబితాల్లో తప్పులు సవరించాలి
టిఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లారెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్



ఎస్‌జిటి ఖాళీలన్నీ బదిలీలకు చూపించాలని, ఆప్షన్స్ గడవు పొడిగించాలని సీనియార్టీ జాబితాలో తప్పులు సవరించాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఎస్‌జీటీ తత్సమాన కేటగిరీ ఉపాధ్యాయుల బదిలీలకు వేలాది పోస్టులను బ్లాక్ చేసి అప్రకటిత రేషనలైజేషన్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తు కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన చేశారు.. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లారెడ్డి మాట్లాడుతూ రేషనలైజేషన్‌పై విధానపరమైన నిర్ణయం తీసుకోకుండా విద్యార్థుల సంఖ్యననుసరించి అదనపు పోస్టులను బ్లాక్ చేసిన విద్యాశాఖ అవసరమైన పాఠశాలలకు పోస్టులను మాత్రం కేటాయించటం లేదన్నారు. బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌లో లేని హేతుబద్ధీకరణను మధ్యలో జొప్పించి కేవలం ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో మాత్రమే అమలు చేయటం గందరగోళానికి గురిచేస్తున్నది అన్నారు. కోర్టు కేసులను బూచిగా చూపి వేల సంఖ్యలో ఉండే ఎస్జీటి లకు ఆప్షన్ గడువును ఒక్క రోజే ఇచ్చి హడావుడిగా ముగించాలని చూడటం సమంజసం కాదన్నారు. సీనియారిటీ జాబితాల్లో తప్పులు సవరించకుండా, ఖాళీలను పూర్తి స్థాయిలో చూపించకుండా జరిపే బదిలీలు ఎవరి ప్రయోజనం కోసమని ఉపాధ్యాయులు ప్రశ్నిస్తున్నారు. విద్యాశాఖ అసమర్ధత, అసమగ్ర విధానాలు బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ ఏడాదిన్నరగా సాగతీతకు కారణమైనాయి. అదే ఉపాధ్యాయుల్లో అశాంతికి, అనైక్యతకు దారితీసింది అన్నారు .

పాలకుల అస్తవ్యస్త విధానాల కారణంగా రాష్ట్రంలో దశాబ్దకాలంగా పాఠశాల విద్య పతనావస్థకు చేరువైంది అన్నారు . అదే విధానాలను ఇంకా కొనసాగిస్తే ప్రభుత్వ పాఠశాలలు పూర్తిగా కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడుతుంది అని ఆందోళన వ్యక్తం చేశారు. తొమ్మిదేళ్ళుగా పదోన్నతులు, ఆరేళ్ళుగా బదిలీలు లేక విద్యారంగంలో సంక్షోభం నెలకొన్న నేపద్యంలో పోరాడి సాధించుకున్న షెడ్యూలును విజయవంతంగా నిర్వహించేటందుకు సహకరించాలనే ఉద్దేశ్యంతో చిన్నచిన్న పొరపాట్లు జరిగినా సర్దుకు పోతున్నామని కానీ సాఫ్ట్ వేర్ లోపాలు, సర్వర్ సమస్యలకు తోడు అప్రకటిత రేషనలైజేషన్ బదిలీల ప్రక్రియను అపహాస్యం చేస్తుంది అన్నారు. లక్షల మంది విద్యార్థులకు వందలాది కళాశాలలు, పదులసంఖ్యలో కోర్సులతో ఇంజనీరింగ్, మెడిసిన్ కౌన్సెలింగులు ఆన్లైలో సమర్ధవంతంగా నిర్వహించగలుగుతున్నప్పుడు కేవలం కొన్ని వేలమంది ఉపాధ్యాయులకు వెబ్ కౌన్సెలింగ్ సక్రమంగా నిర్వహించలేకపోవటం ఏమిటని ప్రశ్నించారు. అవసరమైతే ప్రక్రియను రెండురోజులు వాయిదావేసి సమస్యలన్నీ సానుకూలంగా పరిష్కరించి, పొరపాట్లను సవరించి పారదర్శకంగా వెబ్ కౌన్సెలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్, మహబూబాబాద్ మండల అధ్యక్షులు జి సంజీవ, కురవి మండల ప్రధాన కార్యదర్శి కే రాజశేఖర్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు బి హరినాయక్, ఉపాధ్యాయులు ఎం ఏ సత్తర్, జె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

డాక్టర్స్ డే సందర్భంగా 'నవతెలంగాణ'తో దంతాలపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ బి చైతన్య ఇంటర్వ్యూ

నవతెలంగాణ-దంతాలపల్లి



నవతెలంగాణ: డాక్టర్ గా నమస్తే డాక్టర్ డే శుభాకాంక్షలు

డాక్టర్: నమస్కారం థాంక్యూ వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు.

నవతెలంగాణ: అనారోగ్య సమస్యలు ఉన్నవారికి మీరు ఇచ్చే సూచన? మీరు అందించే చికిత్స ఏమిటి ?

డాక్టర్: అనారోగ్య సమస్యలు ఉన్నవారు తప్పనిసరిగా దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలి. అప్పుడు రోగి లక్షణాలు వారికి కలుగుతున్న అనారోగ్య సమస్యలు వారి మాటల ద్వారా తెలుసుకొని, సరి అయిన రీతిలో పేషెంట్ అనారోగ్య సమస్యను గుర్తించి తాము ఇచ్చేసి కిట్స్ ద్వారా తగ్గే అవకాశం ఉంటే తగ్గించడం, లేదంటే పేషెంట్ ని సంబంధిత ప్రత్యేక వైద్యుని వద్దకు చికిత్స కోసం వెళ్లమని సూచించడం జరుగుతుంది.

నవతెలంగాణ: సీజనల్ వ్యాధులపై మీరిచ్చే సలహాలు, సూచనలు ఏమిటీ ?

డాక్టర్: ఇప్పుడు వర్షాలు పడడం మొదలైంది కాబట్టి ప్రతి ఒక్కరూ దోమల గురించి చాలా జాగ్రత్తగా ఉండాలి. పరిసరాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి. కొబ్బరి చిప్పలు తదితర వాటిల్లో నీరు నిల్వ ఉండడం మూలాన దోమలు తయారై డెంగ్యూ, మలేరియా వంటి విష జ్వరాల బారిన పడే ప్రమాదం ఉంటుంది. కురుస్తున్న వర్షాల వల్ల నీరు కాల్షియం అయ్యే అవకాశం ఉంటుంది. కలుషిత ఆహారం నీరు తీసుకోవడం మూలాన అతిసార వ్యాధికి గురయ్యే అవకాశం ఉంటుంది. అందుకే పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు వహించాలి.

నవతెలంగాణ : డెంగ్యూ జ్వరం గురించి వివరిస్తారా ?

డాక్టర్ : డెంగ్యూ జ్వరం ఏ డి సి జి ప్టి అనే దోమ కాటు వల్ల సంక్రమించే వ్యాధి, డెంగ్యూ జ్వరం యొక్క లక్షణాలు అధిక జ్వరం, దద్దుర్లు తలనొప్పి కండరాలు కీళ్ల నొప్పులు, కొన్ని తీవ్రమైన కేసులు రక్తస్రావం, షాకుకు దారితీస్తాయి. ఇది ప్రాణాంతకం అవుతుంది. సాధారణంగా సంక్రమణ తర్వాత నాలుగు ఆరు రోజుల నుండి ప్రారంభమవుతాయి. 10 రోజుల వరకు ఉంటాయి. ఆకస్మిక అధిక జ్వరం (105 డిగ్రీలు) కాలేయం పెద్దదిగా మారడం రక్త ప్రసరణ వ్యవస్థ వైఫల్యం వంటి అరుదైన సమస్యలు ఇందులో ఉన్నాయి. లక్షణాలు భారీ రక్తస్రావం షాక్ మరణంగా మారవచ్చు. దీన్ని డెంగ్యూ షాక్ సిండ్రోమ్ (డీఎస్ఎస్) అంటారు. మీ రక్త నాళాలు దెబ్బతిన్నప్పుడు లీకేజ్ అయినప్పుడు తీవ్రమైన డెంగ్యూ వస్తుంది. మీ రక్త ప్రవాహంలో గడ్డకట్టే కణాల సంఖ్య (ప్లేట్ లెట్) తగ్గుతుంది. ఇది స్ట్రోక్ అంతర్గత రక్తస్రావం, అవయవ వైఫల్యం మరణానికి కూడా దారి తీస్తుంది. ఎవరికైనా డెంగ్యూ జ్వరం లక్షణాలు కనిపించినప్పుడు వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

నవతెలంగాణ : మలేరియా జ్వరం గురించి వివరిస్తారా ?

డాక్టర్ : అన్ని దోమలు మలేరియాను వ్యాప్తి చేయవు మలేరియా అనేది ప్లాస్మోడియం అనే పరాన్న జీవి వల్ల కలిగే ప్రాణాంతకమైన దోమల ద్వారా సంక్రమించే అంటువ్యాధి. కేవలం అనో ఫిలాస్ అనే ఆడ జాతి దోమల వల్ల మాత్రమే మనుషులకు మలేరియా సోకుతుంది . గర్భంలో ఉన్న శిశువుకు తల్లి నుంచి వ్యాధి రావచ్చు. వ్యాధిగ్రస్తుని రక్తం ఎక్కించడం వలన, వ్యాధిగ్రస్తుడు వాడిన సిరంజీ వాడడంతో కూడా మలేరియా బారిన పడవచ్చు.

నవతెలంగాణ : మలేరియా జ్వరం ,లక్షణాలు నివారణ ?

డాక్టర్ : మలేరియా సాధారణ లక్షణాలు జ్వరం చలి తలనొప్పి వికారం వాంతులు అలసట పొత్తికడుపు నొప్పి, వేగంగా శ్వాస తీసుకోవడం, దగ్గు మొదలైనవి ప్రస్తుతం మలేరియా కు సమర్థవంతమైన చికిత్స అందుబాటులో ఉంది. అయితే సమయానికి చికిత్స చేయించుకోకపోతే మలేరియా ప్రాణాంతకంగా పరిణమిస్తుంది.

రైతు భరోసా పై అభిప్రాయ సేకరణ

ఎర్రబెల్లి గూడెం పిఎసిఎస్ చైర్మన్‌గా దేవేందర్‌రావు

నవతెలంగాణ-నెల్లికుదురు



రైతు భరోసా కార్యక్రమం పై రైతుల అభిప్రాయ సేకరణను సేకరించినట్లు ఎర్రబెల్లిగూడెం పీఏసీఎస్ చైర్మన్ పోనుగోటి దేవేందర్‌రావు, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్‌రావు తెలిపారు. మండలంలోని ఎర్రబెల్లి గూడెం గ్రామంలోని రైతు వేదికలో ప్రత్యేక జనరల్ బాడీ సమావేశం రైతు భరోసా పథకంపై సలహాలు సూచనల కొరకై ఆదివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎర్రబెల్లి గూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కాచికల్, రామాంజపురం, ఎర్రబెల్లిగూడెం, మెచరాజపల్లి గ్రామాల రైతులతో ఎర్రబెల్లిగూడెం క్లస్టర్ రైతువేదికలో సమావేశం ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ఈ సమావేశంలో హాజరు అయినా 4గ్రామాలకు చెందిన ప్రతి ఒక్క రైతును రైతుబంధు మీద వారి యొక్క అభిప్రాయాలు, సలహాలు, సూచనలు తీసుకొని వాటిని రిజిస్టర్లో రాసి ప్రభుత్వానికి అందజేస్తున్నట్లు తెలిపారు. రైతు ఆర్థికంగా అభివద్ధి చెందాలంటే తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి పొందాలంటే వ్యవసాయ శాఖ ఆలోచనలు తీసుకొని వ్యవసాయం చేసినట్లయితే మీకు ఎంతో లాభం చేకూరుతదని అన్నారు.కార్యక్రమంలో,మరిపెడ డివిజన్ ఏడిఏ శోభన్ బాబు, నెల్లికుదురు మండల వ్యవసాయ అధికారి రవీందర్, పాక్స్ అడిషనల్ డైరెక్టర్, పాక్స్ చైర్మన్ దేవేందర్ రావు,ఎర్రబెల్లిగూడెం డైరెక్టర్లు రమేష్ వెంకటరెడ్డి శ్రీను కిరణ్ యాకూబ్ ఎల్లమ్మ క్లస్టర్ ఏఈఓ చందన, సీఈఓ సుభాష్,పాక్స్ డైరెక్టర్లు, రవీందర్, మహేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

సంతాల్ ఆదివాసీల తిరుగుబాటును స్మరించుకుదాం

ఏఐటిఎఫ్ రాష్ట్ర నాయకులు పూనెం వినయ్

నవ తెలంగాణ-బయ్యారం



మన భాషా, సంస్కతి, రాజ్యాంగ హక్కులను కాపాడుకొనుట కై పోరాడుదామని ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం రాష్ట్ర నాయకులు పూనం వినయ్ కుమార్ అన్నారు. మండలంలోని కొత్తగూడెం, కోయగూడెం, కంబాలపల్లి, కొత్త లక్ష్మీపురం గ్రామాలలో ఆదివారం జరిగిన కార్యక్రమాలలో ఆయన పాల్గొని మాట్లాడుతూ..మన అడవులనూ, ఖనిజ సంపదలనూ కొల్లగొట్టే కార్పోరేట్లను ప్రతిఘటిద్దామని అన్నారు. మన పోరాటాల ఫలితంగా 2006 అటవీ హక్కుల చట్టం వచ్చిందని, అయినా అదీ సక్రమంగా అమలు కావటల్లేదని, చట్టం యొక్క ఉపోద్ఘాతంలో పేర్కొన్నట్లు చారిత్రాత్మక అన్యాయం ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నదని ఆయన అన్నారు. ఆర్.ఎస్.ఎస్ బిజెపి ప్రభుత్వం కేంద్రంలో వచ్చిన తర్వాత మన హక్కుల పై దాడుల తీవ్రమైయ్యాయని, ఇప్పటికే ఉనికిలో ఉన్న అటవీ, పర్యావరణం చట్టాలను బడా కార్పోరేట్ శక్తుల ప్రయోజనాలను కాపాడటానికి 2022లో పార్లమెంట్‌లో సవరించబడినాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పూణే భిక్షం, చింత వెంకటేశ్వర్లు, చాపల రామన్న, మోకాల రమేష్, గుంట కాంతారావు, చంద్రయ్య, మోకాళ్ల రవి, చింత రాంబాబు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గార్ల : బ్రిటిష్ వలస వాదానికి వ్యతిరేకంగా జరిగిన భారత స్వాతంత్ర్య పోరాటంలో జూన్ 30 అత్యంత ప్రాముఖ్యత కలిగిన రోజని ఆదివాసులు తిరుగుబాటు చేసి వారి హక్కులకై పోరాడిన రోజు అని ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం (ఏఐటిఎఫ్) రాష్ట్ర నాయకులు జీ.సక్రు అన్నారు. మండలంలోని చిన్న కిష్టాపురం గ్రామంలో సంతాల్ ఆదివాసుల తిరుగుబాటును స్మరించుకుంటూ పి.లక్ష్మీ నారాయణ అధ్యక్షతన జరిగిన సభలో సక్రు మాట్లాడారు. మన భూములు, మన అడవులు, సహజ వనరుల రక్షణ కొరకు ఐక్యంగా పోరాటాలు చేయాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. సంతాల్ ఆదివాసులు చేసిన చారిత్రాత్మక తిరుగుబాటు పోరాట స్ఫూర్తితో పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రవి, పాపయ్య, సుశీల, కళమ్మ, రాధమ్మ, పాపమ్మ తదితరులు పాల్గొన్నారు.



పోలీస్ ఉద్యోగం సంపూర్ణం సంతోషం

ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఎన్నో సవాళ్లతో కూడిన పోలీసు ఉద్యోగాన్ని సంపూర్ణంగా పూర్తి చేసి పరిపూర్ణంగా పదవి విరమణ పొందడం ఎంతో సంతోషించేదగ్గ విషయం అని ఎస్ పి సుధీర్ రామ్నాథ్ కేకన్ అన్నారు. పదవి విరమణ పొందిన ఎస్ఐ ఎం.కే బేగ్‌ని ఎస్పీ ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడారు. పదవీకాలం ముగిసిన 38ఏండ్లు సుదీర్ఘ కాలం పోలీసు శాఖకు సేవలందించి పదవి విరమణ పొందిన ఎస్.ఐ ఎం.కె బేగ్ (స్టేషన్ ఘన్పూర్ ఏఎస్సై నుండి ఎస్సైగా ప్రమోషన్ పొంది మహబూబాబాద్ జిల్లాకు వచ్చినారు) జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో పదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ అనివార్యమన్నారు. ఎన్నో సవాళ్లతో కూడుకుని వున్న పోలీస్ ఉద్యోగం సంపూర్ణంగా చేసి పదవి విరమణ పొందడమే గొప్ప విజయం అన్నారు. ఇంతకాలం సేవలందించగలిగారంటే కుటుంబ సభ్యుల సహకారం కూడా ఎంతో ఉందన్నారు. పదవి విరమణ పొందుతున్న ప్రతి ఉద్యోగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఎస్పీ చేతుల మీదుగా పూలమాలవేసి శాలువాతో సత్కరించారు. వారికి జ్ఞాపికలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.



ఏకలవ్య పాఠశాలకు నూతన సిబ్బంది

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని నామాలపాడు ఏకలవ్య పాఠశాలకు నూతన సంవత్సరం 2024-25 కు శాశ్వత నూతన సిబ్బంది వచ్చినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కె. రవి బాబు తెలిపారు. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలకు జూలై 1 తారీకు నుండి నూతన విద్యా సంవత్సరం పున:ప్రారంభం అవుతుందని తెలిపారు. ఎన్.ఈ.ఎస్.టి.ఎస్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నిర్వహించిన పరీక్ష ద్వారా 22 మంది నూతన అధ్యాపకులు పాఠశాలకు నియమించడం జరిగిందని తెలిపారు. ఈ నియమించబడిన ఉపాధ్యాయులు వేరే వేరే రాష్ట్రాల నుంచి తెలంగాణ నుంచి 4, బీహార్ నుంచి 1, ఉత్తరప్రదేశ్ నుంచి 6, హర్యానా నుంచి 4, ఢిల్లీ నుంచి 1, రాజస్థాన్ నుంచి 4, హిమాచల్ ప్రదేశ్ నుంచి 1, పశ్చిమ బెంగాల్ నుంచి 1 నియమించ బడ్డారని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో నూతనంగా వచ్చిన ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బందికి, అదే విధంగా ఇంటర్ ప్రథమ విద్యార్థిని, విద్యార్థులకు కొన్ని ముఖ్య సూచనలు చేయడం జరిగిందని తెలిపారు. నూతనంగా వచ్చిన ఉపాధ్యాయ మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది ఇక్కడి వాతావరణం బాగుందని సంతోషం వ్యక్తం చేసినట్లు తెలిపారు.



ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుకున్న 2005-2006వ పూర్వ విద్యార్థుల బ్యాచ్ ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించుకున్నట్లు పూర్వ విద్యార్థులు రత్నపురం భీమన్న ఏర్పుల సోమయ్య పాము రాజేష్ సంధ్య పిట్టల రవి తెలిపారు ఆదివారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో 2005-2006వ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి గుర్తింపులను నెమరువేసుకుంటూ చిన్ననాటి స్నేహితులు కలుసుకొని ఒకరినొకరు అలై బలై చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన తోటి సోదరులకు కతజ్ఞతలు తెలిపారు అనంతరం ఆ బ్యాచ్ మండల కేంద్రంలో చెందిన పాము రాజేష్‌కు ఇంటర్నేషనల్ ఆర్టిస్ట్‌గా ఎదగడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు ఆర్టిస్ట్‌గా ఎదిగిన రాజేష్‌ను గురువులు శాలువాతో ఘనంగా సత్కరించినట్లు తెలిపారు. సందర్భంగా చదువుకున్న పాఠశాలకు 20 కుర్చీలను బ్యాచ్ తరపున అందించినట్లు తెలిపారు. అనంతరం చిన్ననాటి పాఠాలు బోధించిన గురువులు ఏం రవి శ్రీనివాస్ యాకోబ్ రెడ్డి ఆదిరెడ్డి రమేష్ పార్వతి గురువులకు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శ్రీవాణి నరేష్ వ్యాకరణ ఐలయ్య ఆకుల రాజుతో పాటు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ యువజన సంఘం మండల అధ్యక్షుడిగా పోలోజు భీష్మ

నవతెలంగాణ-దంతాలపల్లి



విశ్వకర్మ యువజన సంఘం మండల అధ్యక్షులుగా మండలంలోని పెద్ద ముప్పారం గ్రామానికి చెందిన పోలోజు భీష్మ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు విశ్వకర్మ నాలెడ్జి సెంటర్ జాతీయ అధ్యక్షులు శివ రామ్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా మండల యువజన సంఘం అధ్యక్షులు పోలోజు భీష్మ మాట్లాడుతూ నిరంతరం సంఘ అభివద్ధికి నా వంతు కషిగా పనిచేసి సంఘం అభివద్ధికి సహకరిస్తానని వారు నాపై నమ్మకంతో ఈ బాధ్యతని అప్పగించినందుకు మండల ప్రజలకు జిల్లా, రాష్ట్ర నాయకులకు కతజ్ఞతలు తెలిపారు.



నూతన ఆర్మీచీఫ్‌గా ఉపేంద్ర ద్వివేది

న్యూఢిల్లీ : లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ (సిఒఎఎస్)గా ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. 1964 జులై 1న జన్మించిన లెఫ్టినెంట్ జనరల్ ద్వివేది 1984 డిసెంబర్ 15న సైన్యం (జమ్ము కాశ్మీర్ రైఫిల్స్)లో చేరారు. కమాండ్ ఆఫ్ రెజిమెంట్ (18 జెకెరైఫిల్స్), బ్రిగేడ్ (26 సెక్టార్ అస్సాం రైఫిల్స్), డిఐజి, అస్సాం రైఫిల్స్ (తూర్పు), 9 కార్ప్స్ వంటి కీలక పదవుల్లో పనిచేశారు. నార్తర్న్ ఆర్మీ కమాండర్‌గా సుదీర్ఘ కాలం సేవలందించారు. మధ్యప్రదేశ్‌లోని రేవా సైనిక్ స్కూల్‌లో ద్వివేది చదువుకున్నారు. నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ కె.త్రిపాఠి ఆయన పూర్వ విద్యార్థి. ఆర్మీ చీఫ్‌గా రెండేళ్ల సేవలందించిన జనరల్ మనోజ్ పాండే ఆదివారం పదవీ విరమణ చేశారు. 2022 ఏప్రిల్ 30న ఆర్మీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన మనోజ్ పాండే ఈ ఏడాది మే 30న పదవి విరమణ చేయాల్సి వుంది. కొత్త చీఫ్ నియామకంలో జాప్యం కారణంగా కేంద్రం ఆయన సర్వీసును నెలరోజుల పాటు పొడిగించింది. జూన్ 11న వైస్ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ ద్వివేదిని నూతన చీఫ్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

Printed and Published by Nandayla Narsimha Reddy on behalf of Navatelangana Printers Private Limited, Printed at Navatelangana Printers Private Limited Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Telangana State, Published at Navatelangana Printers Private Limited, Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60886

డాక్టర్స్ డే ప్రత్యేక సంచిక
ఉమ్మడి వరంగల్ జిల్లా

Printed And Published By Nandayala Narsimha Reddy On Behalf Of Navatelangana Printers Private Limited, Printed At Nava Telangana Printers Private Limited Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State, Published At Navatelangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State. Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60887.